శుక్రవారం 19 జూలై 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


మిగిలిన మూడు శ్వేతపత్రాలు అసెంబ్లీలోనే 6

కోర్టులో పిన్నెల్లికి చుక్కెదురు.. బెయిల్ నిరాకరణ 9

పలు వర్శిటీలకు ఇన్‌ఛార్జి వీసీలు 9


# భలే.. ఫేక్మోహన్రెడ్డి!

- కూటమి సర్కారుపై విషంగక్కుతున్న వైసీపీ
- అసత్య ప్రచారాలకు తెగబడుతున్న నీలిమీడియా
- వినుకొండ హత్యోదంతంపై 'జగన్నాటకం'..
- హతుడూ హంతకుడూ వైకాపా శ్రేణులే...
- అయినా.. బాబు సర్కారుపై కుట్ర కథనాలు
- ఇంకా శవరాజకీయాలనే అనుసరిస్తున్న జగన్
- కూటమి ప్రతిష్టను జీర్ణించుకోలేకపోతున్న వైనం
- నేరమేదైనా.. తెదేపాదేనంటూ విషపత్రికలో వార్తలు
- మైనారిటీలను ఊచకోత కోసింది వైసీపీ సర్కారే
- తగుదునంటూ.. నేడు వినుకొండకు వస్తోన్న జగన్

2 లో

*ఔను, మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి అదో టైపు! మంచిని ఓర్వలేరు. చెడును వదల్లేరు. విధ్వంసం అతనికి వినోదం. విషం జిమ్మడం సహజనైజం. ఐదేళ్లు అధికారంలో ఉన్నపుడూ.. ఘోర పరాభవానికి గురైన ఇప్పుడూ ఆయనది అదే తంతు. కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మటమే జగన్ ఏకైక అజెండా. చెప్పి చెప్పి అబద్ధాలకు అలవాటు పడిపోయిన జగన్.. వాస్తవాలు గ్రహించే విచక్షణ కోల్పోయారు. మొన్నటికి మొన్న -పరమ కిరాతకుడు పిన్నెల్లి -'అన్నెంపున్నెం ఎరుగని అమాయకుడ'న్న సర్టిఫికేట్ ఇచ్చారు. ఇప్పుడు పాత పగలతో ప్రాణాలు తీసుకున్న పార్టీ కార్యకర్తల పాప పంకిలాన్ని కూటమికి అంటగట్టే కుట్రకు తెరలేపారు. పచ్చి అబద్ధాలను పదేపదే వల్లిస్తుంటే ప్రజలు నవ్వుతున్నారన్న ఇంగితం లేకుండా.. కూటమిని ఎన్నుకోవడమే ప్రజలు చేసిన మహాపరాధంలా జగన్ ప్రదర్శిస్తోన్న విచిత్ర ప్రవర్తన -ఆయన మానసిక అస్థిమితానికి నిలువుటద్దం! అధికారంలోవున్న ఐదేళ్లూ మైనారిటీలను ఊచకోత కోసిన జగన్.. వ్యక్తిగత కక్షల హత్యోదంతానికి మతంరంగు పులమడానికి వినుకొండకు వస్తుండటం - నిస్సిగ్గుల తనమే. జగన్ శవరాజకీయాలను జనం తిప్పికొట్టడం ఖాయం!*



జగన్‌పై సోషల్ మీడియాలో విస్తృతంగా ట్రోలవుతున్న పోస్టర్

## అధిక వర్షాలపై అలెర్ట్

### యంత్రాంగాన్ని ఆదేశించిన సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా వాతావరణ శాఖ భారీ వర్షాలు సూచిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగం అప్రమత్తం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం అర్ధరాత్రి ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో వర్షాలు తీవ్రంగా నమోదు కావడంతో అధికారులను అలెర్ట్ చేశారు. గురువారం రాత్రి సీఎంవో అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించి -ఏలూరు జిల్లా కలెక్టర్, ఎస్పీలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దవాగుకు రెండు చోట్ల గండిపడే ప్రమాదం నేపథ్యంలో.. ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా చూడాలని అధికారులకు ముందస్తు ఆదేశాలిచ్చారు. ఏపీలో 15 గ్రామాలు, తెలంగాణలో 3 గ్రామాల్లో వరద నీరు చేరే ప్రమాదముందని తెలుస్తోంది.

## పొలిటికల్ పెన్‌కౌంటర్



రషీద్ హత్యోదంతంతో జగన్ మళ్లీ శవరాజకీయాలకు పదును పెడుతున్నారు. హతుడు, హంతకుడూ వైకాపాలే అయినా.. కూటమి ప్రభుత్వంపై బురదజల్లేందుకు జగన్ నేడు వినుకొండకు వస్తున్నారు. రాక్షస పాలన అందించిన జగనే -కొత్త ప్రభుత్వానిది రాక్షస పాలనంటూ వ్యాఖ్యానించడం గురివింద చందమే.

## ఆపన్నులకు అండగా నారా లోకేష్

- కష్టాల్లో ఉన్న వారికి నేనున్నానంటూ భరోసా
- సమస్యల పరిష్కారానికి యువనేత చొరవ
- 18వ రోజు 'ప్రజాదర్బార్'కు పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు



- వివరాలు 4 లో..

### నర్సాపురం ఎంపీడీఓ కుటుంబసభ్యులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు



- పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ
- కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

5

### మున్సిపాలిటీల్లో డ్రైన్ల పూడికతీతకు రూ.50 కోట్లు



- సీజనల్ వ్యాధుల నియంత్రణకు, తాగునీరు కలుషితం కాకుండా చర్యలు
- ఆగస్టు 15న అన్న క్యాంటీన్లు ప్రారంభం
- మంత్రి నారాయణ వెల్లడి

8

### విజయసాయి దురాగతాలకు లెక్కలేదు



- ఐదేళ్లు సెక్రటేరియట్‌కు రాకుండా ముఖం చాటేసిన జగన్
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విమర్శలు

6

### గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్ స్పష్టీకరణ
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో వర్చువల్ సమావేశం

5 లో

*ముస్లింలకు ప్రాధాన్యత*
*తెలుగుదేశ మోదము!*
*మైనారిటీ బతుకులపై..*
*జగను ఉక్కుపాదము!!*

*ఎన్నాళ్లని చల్లగలవు*
*బాబుపైన బురద!*
*జనం జెల్ల కొట్టెనుగా*
*తీర లేద దురద!!*

*బతుకంతా అదేతీరు*
*మారరుగా ఫ్యానుగాళ్లు!*
*అబద్ధాలు అసత్యాలు*
*విషపత్రిక కథనాలు!!*

*వైకాపా రాక్షసులను*
*నమ్మబోరు జనమింక..!*
*అంతకంటె ముందుకెళ్తె*
*ఉన్నదంత ఊడుగాక!!*

-మహాదేవ

### శాంతిభద్రతల పరిరక్షణకు కఠినచర్యలు



5 లో

- అరాచక శక్తులను ఉపేక్షించే ప్రసక్తే లేదు
- బాలికలపై అత్యాచారాలను అధ్యయనం చేస్తున్నాం
- హోంమంత్రి అనిత

## క్యూ కట్టిన వైసీపీ బాధితులు

- జగన్ పాలనలో భూ కబ్జాలు, అరాచకాలపై ఫిర్యాదులు
- బాధితులకు అండగా ఉంటాం.. ప్రతి సమస్యను పరిష్కరిస్తాం
- మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ భరోసా



7 లో

### జగన్ కపట నాటకాలకు కాలం చెల్లింది

మండిపడ్డ మంత్రి లోకేష్

- హింస, అవినీతిపై జగన్ మాట్లాడటమా
- ఫేక్ ప్రచారాలు జనం నమ్మరు
- ప్రజల రక్షణకు కట్టుబడిన ప్రభుత్వం ఇది
- ఏ ఘటననూ ఉపేక్షించం, నిందితులెవరినీ వదలం

5

### వైసీపీ భూతానికి చంద్రబాబు సమాధి కట్టారు

- అరుంధతిలో పశుపతిలా సమాధి నుంచే మళ్లీ ఫేక్ ప్రచారాలు
- వైసీపీ పెంచి పోషించిన గంజాయి, డ్రగ్స్‌తోనే నేరాలు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ ధ్వజం

7

చైతన్యరథం

బౌను, మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి అదో టైపు! మంచిని ఓర్చలేరు. చెడును వదల్లేరు. విధ్వంసం అతనికి వినోదం. విషం జిమ్మడం సహజనైజం. ఐదేళ్లు అధికారంలో ఉన్నపుడూ.. ఘోర పరాభవానికి గురైన ఇప్పుడూ ఆయనది అదే తంతు. కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మటమే జగన్ ఏకైక అజెండా. చెప్పిచెప్పి అబద్ధాలకు అలవాటు పడిపోయిన జగన్.. వాస్తవాలు గ్రహించే విచక్షణ కోల్పోయారు. మొన్నటికి మొన్న -పరమ కిరాతకుడు పిన్నెల్లి -'అన్నెంపున్నెం ఎరుగని అమాయకుడ'న్న సర్టిఫికేట్ ఇచ్చారు. ఇప్పుడు పాత పగలతో ప్రాణాలు తీసుకున్న పార్టీ కార్యకర్తల పాప పంకిలాన్ని కూటమికి అంటగట్టే కుట్రకు తెరలేపారు. పచ్చి అబద్ధాలను పదేపదే వల్లిస్తుంటే ప్రజలు నవ్వుతున్నారన్న ఇంగితం లేకుండా.. కూటమిని ఎన్నుకోవడమే ప్రజలు చేసిన మహాపరాధంలా జగన్ ప్రదర్శిస్తోన్న విచిత్ర ప్రవర్తన -ఆయన మానసిక అస్థిమితానికి నిలువుటద్దం! అధికారంలోవున్న ఐదేళ్లూ మైనారిటీలను ఊచకోత కోసిన జగన్.. వ్యక్తిగత కక్షల హత్యోదంతానికి మతరంగు పులమడానికి వినుకొండకు వస్తుండటం - నిస్సిగ్గుల తనమే. జగన్ శవరాజకీయాలను జనం తిప్పికొట్టడం ఖాయం!




# భలే.. ఫేక్మోహన్రెడ్డి!

- కూటమి సర్కారుపై విషంగక్కుతున్న వైసీపీ
- అసత్య ప్రచారాలకు తెగబడుతున్న నీలిమీడియా
- వినుకొండ హత్యోదంతంపై 'జగన్నాటకం'..
- హతుడూ హంతకుడూ వైకాపా శ్రేణులే...
- అయినా.. బాబు సర్కారుపై కుట్ర కథనాలు
- ఇంకా శవరాజకీయాలనే అనుసరిస్తున్న జగన్
- కూటమి ప్రతిష్టను జీర్ణించుకోలేకపోతున్న వైనం
- నేరమేదైనా.. తెదేపాదేనంటూ విషపత్రికలో వార్తలు
- మైనారిటీలను ఊచకోత కోసింది వైసీపీ సర్కారే
- తగుదునంటూ.. నేడు వినుకొండకు వస్తోన్న జగన్



అమరావతి (చైతన్య రథం): బౌను, మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి అదో టైపు! మంచిని సహించలేరు. చెడును వదల్లేరు. విధ్వంసం అతనికి మహాదానందం. విషం జిమ్మడం సహజ నైజం. ఐదేళ్లు అధికారంలో ఉన్నపుడూ.. ఇప్పుడు ఘోర పరాభవానికి గురైనపుడూ ఒకటే తంతు. కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మటమే జగన్ ధ్యేయం. ఐదేళ్లు అబద్ధాలు చెప్పిచెప్పి అలవాటుపడిపోయిన జగన్.. చివరకు వాస్తవాలు గ్రహించే విచక్షణ కోల్పోయారు. మొన్నటికి మొన్న -పరమ కిరాతకుడైన పిన్నెల్లిని జైలులో పరామర్శించి 'అన్నెంపున్నెం ఎరుగని అమాయకుడ'న్న సర్టిఫికేట్ ఇచ్చేసిన జగన్.. ఇప్పుడు పాత కక్షలతో ప్రాణాలు తీసుకున్న పార్టీ కార్యకర్తల పాప పంకిలాన్ని కూటమికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారు. పచ్చి అబద్ధాలను పదేపదే వల్లెవేస్తుంటే ప్రజలు నవ్వుతున్నారన్న ఇంగితం లేకుండా.. కూటమిని ఎన్నుకోవడమే ప్రజలు చేసిన మహాపరాధంలా జగన్ ప్రదర్శిస్తోన్న విచిత్ర ప్రవర్తన ఆయన మానసిక అస్థిమితానికి నిలువుటద్దం.

## హతుడూ హంతకుడూ వైకాపాలే!

పల్నాడు జిల్లా వినుకొండ ఆర్టీసీ బస్టాండ్‌వద్ద బుధవారం రాత్రి బహిరంగంగా షేక్ జిలానీ అనే వ్యక్తి పాత మిత్రుడు షేక్ రషీద్‌ని కత్తితో నరికి చంపాడు. ఇద్దరూ వైసీపీలోవున్న రౌడీషీటర్ పిఎస్ ఖాన్ అనుచరులే. గత తగాదాల నేపథ్యంలో షేక్ రషీద్‌పై పగబట్టిన షేక్ జిలానీ ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. రషీద్‌ని హత్య చేస్తుండగా చూసిన ప్రత్యక్ష సాక్షులే పోలీసులకు సమాచారమిచ్చి, రషీద్‌ని ఆస్పత్రికి తరలించడానికి సహాయపడ్డారు. అక్కడున్న సీసీ కెమెరాలలో హత్యాఘటన రికార్డయ్యింది. నెలరోజుల చంద్రబాబు పాలనలో శాంతిభద్రతలు అదుపుతప్పాయంటూ అబద్ధాన్ని పదేపదే ప్రచారం చేస్తున్న వైసీపీ నీలి, బులుగు మీడియాలు -ఈ ఉదంతంతో శవరాజకీయాలకు తెరలేపింది. తాము చేస్తోన్న అబద్ధాల ప్రచారాన్ని, మరో అబద్ధపు ప్రచారంతో నిజం చేయాలన్న కుట్రతో -హంతకులు టీడీపీ శ్రేణులేనంటూ దుష్ప్రచారానికి తెగబడింది. సొంత బాబాయి హత్యోదంతం రక్తపు చారికలను -చంద్రబాబుకు ఆపాదించి శవరాజకీయాలకు తెరలేపిన నీచ చరిత్ర వైసీపీది. ఆ ఉదంతం నుంచీ ఐదేళ్లు అధికారంలో ఉన్నపుడూ శవరాజకీయాలనే ఆశ్రయించిన జగన్‌రెడ్డి.. రషీద్ హత్యోదంతాన్నీ తెదేపాకు ఆపాదించాలన్న కుట్రకు తెరలేపారు. ఫేక్మోహన్రెడ్డి నైజం, నీలిమీడియా అసత్య ప్రచారాలపై అవగాహనవున్న తెదేపా శ్రేణులు -వాస్తవాలను రాష్ట్ర ప్రజల ముందుపెట్టారు. హతుడు, హంతకుడు ఇద్దరూ వైసీపీ శ్రేణులేనంటూ -ఫోటో సహా సాక్షి చెత్త న్యూస్ క్లిప్పింగ్ ట్యాగ్ చేసింది.

## జనం నమ్మని శవరాజకీయం

వైసీపీ శవరాజకీయాలను అనుభవపూర్వకంగా చూసిన రాష్ట్ర ప్రజలు -పాత కక్షలతో పార్టీలో ఒకరినొకరు చంపుకుని.. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయంటూ చంద్రబాబు ప్రభుత్వంపై విషం జిమ్మడాన్ని తిప్పికొడుతున్నారు. పార్టీ హైకమాండ్ జగన్‌రెడ్డి ఆదేశాల మేరకే నీలి, బులుగు మీడియాలు బరితెగింపు ప్రదర్శిస్తున్నాయంటూ దుమ్మెత్తి పోస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయన్న అపవాదును నిజం చేయడానికి -వైసీపీ ఎంతకైనా తెగించవచ్చన్న వాదనలూ వినిపిస్తున్నాయి. నిజానికి -గురువారం సాయంత్రం 'జగన్ జమానాలో శాంతిభద్రతల' పరిస్థితిపై కూటమి సర్కారు శ్వేతపత్రం విడుదల చేయాలి. దారుణాలు, దౌర్జన్యాలు, దోపిడీలు, హత్యలు, అత్యాచారాలు, ప్రత్యర్థులపై కేసులు.. ఇలా జగన్ సాగించిన రాక్షస పాలన బండారాన్ని ఆధారాలు సహా జనంముందు పెట్టేందుకు చంద్రబాబు ప్రభుత్వం శ్వేతపత్రం సిద్ధం చేసింది. ఇప్పటికే కూటమి ప్రభుత్వం విడుదల చేసిన నాలుగు శ్వేతపత్రాలతో జగన్ పాలనలోని దాష్టీకాలు బహిరంగమయ్యాయి. రాష్ట్రానికి వేల కోట్ల నష్టం చేకూర్చిన జగన్ -కూటమి శ్వేతపత్రాలతో ప్రజల ముందు దోషిగా నిలబడ్డారు. ఇపుడు తన పాలనలోని లా అండ్ ఆర్డర్ వైఫల్యం బహిరంగమైతే పరువు పూర్తిగా పోతుందన్న భయంతో.. 'హత్యోందంతాన్ని' తెరపైకి తెచ్చారా? వైసీపీ కుట్రలో భాగంగా జరిగిన హత్య అయివుంటుందా? తన అబద్ధాలను నిజాలుగా నమ్మించేందుకు వైసీపీ ఎంతకైనా తెగించవచ్చన్న అనుమానాల్లో ఇది భాగమా? అన్న చర్చ రాష్ట్రంలో మొదలైంది. ఎన్నికలలో ఘోర పరాజయం కారణంగా ప్రజలకు మొహం చూపలేక బెంగళూరుకు తాత్కాలిక మకాం మార్చిన జగన్.. శవరాజకీయ వ్యూహంతో మళ్లీ ప్రజల మధ్యకు వచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారా? అన్న అనుమానాలూ వెల్లువెత్తుతున్నాయి. ఏదేమైనా తన స్వార్థానికి పార్టీ శ్రేణుల ప్రాణాలనూ ఫణం పెడుతున్న జగన్‌రెడ్డిని -ఎలా అర్థం చేసుకోవాలి? అన్న రచ్చ రాష్ట్రంలో మొదలైంది.

## అక్కసుతో రగిలిపోతున్న జగన్?

ఎన్నికలలో ఘోర పరాభవాన్ని జీర్ణించుకోలేకపోతున్న జగన్ -తెలుగుదేశం ప్రభుత్వంపై విషం జిమ్మడమే పనిగా పెట్టుకున్నారు. మళ్లీ అధికారం కోసమే ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ప్రజలపై ప్రేమ కురిపించిన జగన్.. ఓటమితో ఆ విషయాన్నే మర్చిపోయారు. పైగా ప్రజలే తనను మోసం చేశారని ఎదురు కోలాటానికి దిగిన జగన్.. రాష్ట్ర సంక్షేమాన్ని గాలికొదిలి బెంగళూరుకు జెండా ఎత్తేశారు. అధికారం దక్కకపోయినా.. రాష్ట్రాభివృద్ధికి నిర్మాణాత్మక పాత్ర పోషించాల్సిన జగన్.. ఐదేళ్ల తరువాత మళ్లీ తానే అధికారంలోకి వస్తానని డాంబికాలు పలుకుతున్నారంటే జగన్ రాజకీయ అస్థిమితాన్ని అర్థం చేసుకోవచ్చు. 'ఐదేళ్లు కళ్లు మూసుకుంటే ఇట్టే గడిచిపోతాయని' ఓడిన పార్టీ నేతలను ఓదార్చిన జగన్ - రాష్ట్ర ప్రజల అభివృద్ధి,

- (మిగతా వివరాలు 3లో)

# భలే.. ఫేక్మోహన్రెడ్డి!




(2వ పేజీ తరువాయి)

సంక్షేమం గురించి ఒక్క మాట మాట్లాడింది లేదు. పైగా–రాష్ట్ర పునర్నిర్మాణానికి అంకితమైన చంద్రబాబు పాలనపై బురదజల్లడమే జగన్ అజెండాకావడం సిగ్గుచేటు. వైసీపీలో ఏ–టూ విజయసాయిరెడ్డి రాసలీలల బాగోతం బట్టబయలై పార్టీ పరువుగంగలో కలిసింది. పరువు తక్కువ వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకు 'శవరాజకీయాలకు'తెరలేపి వైసీపీ మరోతప్పు చేసింది.

రాజకీయంగా నిర్మాణాత్మక పాత్ర పోషించే సమర్థతలేని ఫేక్మోహన్రెడ్డి –ఫేక్ కథనాలతో రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. అందులో భాగమే.. విశాఖ ఉక్కును అమ్మేస్తున్నారన్న కథనం. సాక్షాత్తూ కేంద్రమంత్రే రాష్ట్రంలో పర్యటించి అదంతా అబద్ధమంటూ ప్రకటించేసరికి మరోసారి జగన్ పరువుపోయింది. పెంచిన పింఛన్లు ఎగ్గొడుతున్నారంటూ జగన్ విషపుత్రిక మరో కథనం వండింది. ఖచ్చితమైన తేదీకి, ఖచ్చితమైన సమయానికి లబ్ధిదారుల ఇళ్ళవద్దే పంచన్లు –పండగ వాతావరణంలో అందించేసరికి నీలిమీడియా నోరు మూసుకుంది. టీటీడీలో తెలంగాణకు వాటా ఇవ్వనుందని ఒకరోజు, చంద్రబాబు తన సామాజిక వర్గీయులకే పదవులు కట్టబెడుతున్నారంటూ మరోరోజు, ఇంగ్లీషు మీడియం ఎత్తేస్తున్నారని, నిరుద్యోగభృతి ఇవ్వరని, తల్లికి వందనం అమలు చేయరని.. –ప్రతిపక్ష హోదాకూడాలేని వైసీపీయే ప్రభుత్వ విధానాలను ప్రకటించేస్తూ ప్రజల్లో విద్వేషాలు సృష్టించే ప్రయత్నం చేసింది. ఇన్ని అబద్ధపు కథనాలు వండివారుస్తున్నా.. ప్రజలు పట్టించుకోకపోవడం వైసీపీ జీర్ణించుకోలేకపోతోంది.

## నేరమేదైనా వాళ్లదే అంటున్న వైసీపీ

డివైడర్‌ని ఢీకొన్ని వ్యక్తి చనిపోతే –తెదేపా శ్రేణుల హత్యగా కథనాలు అల్లింది వైసీపీ. పార్టీ మాజీ ఎంపీ మార్గాని భరత్ తన కారు తానే తగులబెట్టుకుంటే –తెదేపా చర్యగా వార్త వడ్డించింది. ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు విశాఖ ఎర్రదిబ్బలను బకాసురుల్లా మింగేసి.. తెదేపా అధికారంలోకి రాగానే ఎర్రదిబ్బలు తవ్వేశారంటూ పచ్చి అబద్ధాలు వల్లెవేసింది. అధికారంలో ఉన్నప్పుడు నదీగర్భాలనే తొలిచేసిన వైసీపీ –ఉచిత ఇసుక అందించిన కూటమి సర్కారుపై అనుచితాల్లు అల్లేసింది. ఒకటి కాదు, నిత్యం పచ్చి అబద్ధాలనే ప్రచారం చేస్తూ పరువు తక్కువ పనులకు దిగజారిన వైసీపీ.. దాని అధినేత జగన్‌రెడ్డి –విధ్వంస, విద్వేష రాజకీయాలనే అనుసరిస్తుండటం సిగ్గుచేటు.

## మైనారిటీలను ఊచకోత కోసింది జగనే..

తెలుగుదేశం ఆవిర్భావంనుంచి ముస్లింలకు అండగా నిలిచిన పార్టీ. మైనారిటీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రోత్సాహాన్నిచ్చిన తెదేపాపై –వైసీపీ విమర్శలు గుప్పించడం దొంగే దొంగ దొంగ అని అరిచిన చందమే. వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్ల బ్రహ్మనాయుడు తన స్వార్థ రాజకీయాలకు మైనారిటీ యువకుడి ప్రాణాలు ఫణం పెట్టిన తీరు క్షమించరానిది. మైనారిటీలపై జగన్ దాష్టీకాలు ప్రపంచానికి తెలియనిది కాదు. వైసీపీ అధికారంలో ఉన్నపుడు మైనారిటీల మారణహోమం సృష్టించింది జగన్‌రెడ్డే. కర్నూలు జిల్లాలో అబ్దుల్ సలీం కుటుంబం బలవన్మరణానికి కారణం వైసీపీ. నరసరావుపేటలో మసీదు స్థలం కాపాడటానికి ప్రయత్నించిన ఇబ్రహీంను నడిరోడ్డుపై పట్టపగలు గొంతుకోసి చంపిన వైసీపీ నేతలను కాపాడింది తాడేపల్లి ప్యాలెస్. ఐదేళ్ల వైసీపీ పాలనలో 18మందికి పైగా మైనారిటీ సోదరులను హతమార్చి.. ఆస్తులను కబ్జా చేసింది వైసీపీ నేతలే. ఫేక్మోహన్రెడ్డి ఘోరాలకు శిక్షగా 11 స్థానాలకే ప్రజలు పరిమితం చేసినా.. అతని వైఖరిలో ఎలాంటి మార్పూ లేదన్నది కాదనలేని సత్యం.

## తగుదునమ్మా అంటూ వినుకొండకు..

అధికారంలో ఉన్నపుడు మైనారిటీలను ఊచకోత కోసిన జగన్ –వినుకొండ హత్యోదంతంలో మైనారిటీలపై దొంగ ప్రేమ ప్రదర్శించేందుకు తగుదునమ్మా అంటూ వస్తుండటం విడ్డూరం! హతుడు, హంతకుడు తన పార్టీ శ్రేణులే అయినా.. తెదేపాపై బురదజల్లేందుకు పనిగట్టుకుని వస్తున్న జగన్‌కు మైనారిటీల నుంచే ఎదురుదెబ్బ తప్పదు. పరాభవం తరువాత దాక్కుని.. వెళ్లిన ప్రతిచోటా ఛీ కొట్టించుకుని.. ఇప్పుడు జనంలోకి రావడానికి 'శవరాజకీయాన్ని' ఆశ్రయిస్తున్న జగన్నాటకాలను ప్రజలు హర్షిస్తారనుకోవడం భ్రమ!.

# వంశీకి మూడినట్టే!

- నియోజకవర్గం నుంచి వల్లభనేని గాయబ్
- అనుచరుల అరెస్టులపై మాజీ ఎమ్మెల్యే బెంబేలు
- బయటినుంచే స్థానిక రాజకీయాలపై ఆరా
- చట్టం తన పని తాను చేస్తోంది...
- యార్లగడ్డ ప్రజాదర్బార్‌లోనూ ఫిర్యాదులు

అమరావతి (చైతన్య రథం): అధికారంలో ఉన్నపుడు జగన్ మెప్పుకోసం స్థాయిమర్చి పేట్రేగిన వల్లభనేని వంశీకి మూడినట్టేనన్న టాపిక్ పొలిటికల్ సర్కిల్స్‌లో బలంగా వినిపిస్తోంది. అంతరాలు మరచిపోయి.. రాజకీయ భవిష్యత్ కల్పించిన అగ్రనేతలపైనే అవాకులు చెవాకులు పేలిన వంశీ –తెదేపా టార్గెట్ నుంచి తప్పించుకునే అవకాశమే లేదన్న వాదన బలంగా వినిపిస్తోంది. అయితే, ఎన్నికలలో ఓటమి తరువాత పరిణామాలు అంతకంతకూ వికటిస్తుండటంతో.. నియోజకవర్గం నుంచి వల్లభనేని గాయబ్ అయ్యారు.

గన్నవరం తెదేపా ఆఫీసుపై దాడుల కేసులు తిరగదోడుతున్న నేపథ్యం.. సమాంతరంగా సాగుతోన్న అరెస్టుల సమాచారంతో మాజీ ఎమ్మెల్యే బెంబేలెత్తుతున్నారన్న కథనాలు పొలిటికల్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల్లో –గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్టే కనిపిస్తోంది. వంశీని బుక్ చేసేందుకు పక్కా సాక్ష్యాలతో వ్యూహాలు సిద్ధమవుతున్నాయి. ఆయన ముఖ్య అనుచరుల మీద తాజా కేసులు, కొన్ని అరెస్టులు అందుకు నిదర్శనం కాకపోదు. నియోజకవర్గానికి దూరమైన వంశీ ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారన్న సమాచారం రహస్యంగా ఉంచుతున్నారు. ఓ పద్ధతి ప్రకారం తప్పుల్ని ఎస్టాబ్లిష్ చేసే కార్యక్రమం జరుగుతోందట. టీడీపీ తరఫున రెండుసార్లు గన్నవరం ఎమ్మెల్యేగా గెలిచిన వంశీ –మూడోసారి వైసీపీ బీఫాం మీద పోటీ చేసి ఓడిపోయారు. 2019లో మళ్లీ టీడీపీ నుంచే విజయం సాధించి.. తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీకి జంపయ్యారు. వైసీపీ ఐదేళ్ల అధికారంలో ఉన్న సమయంలో.. పార్టీ ప్రోత్సాహంతో తెదేపా అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్‌పై తీవ్రస్థాయి విమర్శలు గుప్పించారు వంశీ. ఒకదశలో శృతిమించి వ్యక్తిగత వ్యవహారాల ప్రస్తావన వరకూ వెళ్లారు. దిగజారుడు మాటలతో టీడీపీ హిట్ లిస్ట్‌లోకి చేరారు వల్లభనేని. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలలో తెదేపా నేతృత్వంలోని ఎన్డీయే అప్రతిహత విజయం సాధించడంతో.. తెదేపా వర్గాలు ఒక్కసారిగా విజయవాడలోని వంశీ ఇంటిని చుట్టుముట్టాయి. ఆ ఉదంతం చోటుచేసుకున్న తర్వాతనుంచి గన్నవరం నియోజకవర్గానికి వల్లభనేని వంశీ దూరమైనట్టే కనిపిస్తోంది. లోకల్‌గా వంశీ ఎక్కడా కనిపించలేదని సన్నిహితులు సైతం అంటున్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన నెల తర్వాత వంశీపై కేసు బుక్ చేశారు పోలీసులు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో నిందితుడిగా ఆయన పేరును చేర్చడంతోపాటు, మరికొందరు అనుచరుల్నీ బుక్ చేశారు.

ఇక తాజాగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులతో కలిసి నిర్వహించిన ప్రజాదర్బార్‌లోనూ వంశీ అనుచరులపై భారీగా ఫిర్యాదులు అందినట్టు తెలుస్తోంది. మట్టి తవ్వకాల్లో అక్రమాలు, ఎస్సీల భూముల ఆక్రమణ, నకిలీ పత్రాలతో ఇతరుల భూములు రిజిస్ట్రేషన్స్ చేయించుకోవడంలాంటి ఫిర్యాదులు వచ్చినట్టు సమాచారం. ఇప్పుడు వాటన్నిటినీ పరిశీలించి కేసులు నమోదు చేయటానికి అధికారులు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఈక్రమంలో ఇకపై వంశీతోపాటు ఆయన అనుచరులపైనా వరుస కేసులు ఉంటాయన్న చర్చ జరుగుతోంది పొలిటికల్ సర్కిల్స్‌లో. తన ఇంటి మీద దాడి ప్రయత్నం జరిగినప్పటి నుంచి అందుబాటులో లేరు మాజీ ఎమ్మెల్యే. నియోజకవర్గానికి దూరంగా ఉంటూనే తన అనుచరులపై వరుసగా కేసులు నమోదవటం, కొందరు అరెస్ట్ అవడం లాంటి పరిణామాలను తెలుసుకుంటున్నారట. అలాగే తనకు అత్యంత సన్నిహితంగా ఉండే కొందరితో తరచూ మాట్లాడుతూ స్థానిక పరిస్థితుల మీద అవగాహనకు వస్తున్నట్టు తెలుస్తోంది. నెల రోజుల్లో తాను తిరిగి గన్నవరం వస్తానని, ఆందోళన చెందవద్దని క్యాడర్‌కు భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నట్టు చెబుతున్నారు. కానీ వంశీ మాటలు వారిలో ధైర్యం నింపలేకపోతున్నట్టు సమాచారం. తమ నాయకుడు ఎంత చెబుతున్నా వాళ్లు మాత్రం డీలా పడుతున్నారన్నది లోకల్ టాక్. ఎప్పుడు ఏ కేసు పెడతారా? అన్న ఆందోళన పెరుగుతోందట గన్నవరంలోని వంశీ అనుచరుల్లో. అదే సమయంలో టీడీపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందని, పక్కా సాక్ష్యాధారాలతో నేరుగా వంశీ చుట్టూనే ఉచ్చు బిగిస్తోందన్న వార్తలు వాళ్లని ఇంకా కలవరపెడుతున్నాయట. దీంతో రాబోయే రోజుల్లో గన్నవరం రాజకీయం యమ ఘాటుగా మారే అవకాశం గట్టిగానే కనిపిస్తోందని అంటున్నారు పరిశీలకులు..



చైతన్యరథం

# ఆపన్నులకు అండగా నారా లోకేష్

- కష్టాల్లో ఉన్న వారికి నేనున్నానంటూ భరోసా
- సమస్యల పరిష్కారానికి యువనేత చొరవ
- 18వ రోజు 'ప్రజాదర్బార్'కు పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు

అమరావతి (చైతన్యరథం): కష్టాల్లో ఉన్న వారికి నేనున్నానంటూ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇస్తున్నారు. సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్నారు. దీంతో తమ సమస్యలు చెప్పుకునేందుకు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు 'ప్రజాదర్బార్' కు పెద్దఎత్తున తరలివస్తున్నారు. ఈ క్రమంలోనే ఉండవల్లిలోని నివాసంలో నారా లోకేష్ నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్' 18వ రోజు గురువారం జనం భారీగా తరలివచ్చారు. వచ్చిన ప్రతి ఒక్కరిని కలిసిన మంత్రి.. వారి నుంచి విన్నపాలు స్వీకరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని భరోసా ఇచ్చారు.





## నందిగం సురేష్ టిప్పర్ లారీ నా మనవడిని బలితీసుకుంది

మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు చెందిన టిప్పర్ లారీ ఢీకొని నాలుగేళ్ల తన మనవడు దుర్మరణం పాలయ్యాడని, తగిన న్యాయం చేయాలని మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లికి చెందిన తాళ్ల నాగరాజు.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. పాఠశాల నుంచి తన మనవడిని ద్విచక్రవాహనంపై తీసుకువస్తుండగా ఉండవల్లి సెంటర్ వద్ద టిప్పర్ లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని, ప్రమాదంలో తన కాలు విరిగిందని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నందిగం సురేష్ పేరు చెప్పి డ్రైవర్ బెదిరించాడని వాపోయారు. విచారణ జరిపి దోషులకు కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను విన్న లోకేష్.. పరిశీలించి తగిన న్యాయంచేస్తామని భరోసా ఇచ్చారు.

## తప్పుడు దస్తావేజులతో స్థలాన్ని విక్రయించారు

తప్పుడు దస్తావేజులతో తమ నివాస స్థలాన్ని విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లికి చెందిన భవనాశి రాజరాజేశ్వరి.. నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. దుగ్గిరాల మండలం శృంగారపురంలో మట్టి రోడ్ల కారణంగా ఇబ్బందులు పడుతున్నామని, వర్షాకాలంలో మరీ అధ్వానంగా మారాయని, సీసీ రోడ్లు నిర్మించాలని గ్రామ సర్పంచ్ యలవర్తి అంకమయ్య కోరారు. పుట్టకతోటే రెండు కిడ్నీలు పాడైపోయిన తమ కుమారుడికి వైద్యం సాయం అందించి ఆదుకోవాలని మంగళగిరి పట్టణానికి చెందిన తాళ్లూరి శిరీష విజ్ఞప్తి చేశారు. ప్రమాదంలో కాలుకోల్పోయిన తనకు వికలాంగ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని సీతానగరానికి చెందిన ఎస్.సూరిబాబు కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన 8 నెలల కుమారుడికి వైద్యం సాయం చేయాలని తాడేపల్లికి చెందిన పఠాన్ అల్లాబీ విజ్ఞప్తి చేశారు. ఏపీఎస్ఆర్టీసీలో డ్రైవర్‌గా పనిచేస్తున్న తనకు పిల్లల చదువు భారంగా మారిందని, రేషన్ కార్డు మంజూరు చేయాలని కృష్ణా జిల్లా బాపులపాడుకు చెందిన వి.విజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. పెదకాకాని మండలం నంబూరులో తమ స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని విజయవాడకు చెందిన ఎస్.నరేంద్ర కుమార్ విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని లోకేష్ భరోసా ఇచ్చారు.















# నర్సాపురం ఎంపీడీఓ కుటుంబసభ్యులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు

- పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ
- కుటుంబానికి అండగా ఉంటామని భరోసా





అమరావతి (చైతన్యరథం): గత మూడు రోజుల నుంచి ఆచూకీ లేకుండా పోయిన నర్సాపురం ఎంపీడీఓ వెంటక రమణారావు కుటుంబ సభ్యులతో సీఎం చంద్రబాబునాయుడు గురువారం ఫోన్ లో మాట్లాడారు. రమణారావు ఆచూకీ తెలియక తీవ్ర ఆవేదనలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. రమణారావు చివరిగా ఇంటి నుంచి వెళ్లేటప్పుడు ఏం చెప్పారు. ఆయన ఒత్తిడికి గురవ్వడానికి గల కారణాలు ఏంటి అని సీఎం అడిగి తెలుసుకున్నారు.

కొద్ది రోజులుగా వెంకటరమణారావు తీవ్ర ఒత్తిడితో ఉన్నారని... ఉద్యోగ సంబంధిత విషయాల్లో ఇబ్బంది పడ్డారని ఆయన సతీమణి సునీత తెలిపారు. ఆమెతో పాటు, కుమారుడు సాయిరాంతో సీఎం ఫోన్ లో మాట్లాడారు. గతంలో ఎప్పుడైనా ఏవైనా అంశాలు మీ దృష్టికి తెచ్చారా అని సీఎం అడిగారు. ఘటనపై పూర్తి దర్యాప్తు చేస్తామని సీఎం అన్నారు. నిజాయితీ పరుడు, సమర్థుడైన అధికారి ఆచూకీ లేకుండా పోవడంపై ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు.

వెంకట రమణారావు కుటుంబాన్ని ఆదుకుంటామని, ఘటనపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. బాధిత కుటుంబం వద్ద ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి తో కూడా సీఎం మాట్లాడి పలు సూచనలు చేశారు. ఘటనపై లోతుగా దర్యాప్తు జరపాలని....ఎప్పటికప్పుడు సీఎం కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ ను ఆదేశించారు.

### దొరకని ఆచూకీ

నరసాపురం ఎంపీడీవో వెంకటరమణ ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. విజయవాడలోని ఏలూరు కాలువలో రెండు రోజులుగా గాలింపు చేపట్టారు. ఎంపీడీవో చివరిసారిగా మచిలీపట్నం రైల్వేస్టేషన్ నుంచి నేరుగా విజయవాడలోని మధురానగర్ స్టేషన్‌లో దిగినట్లు పోలీసులు గుర్తించారు. రైల్వేస్టేషన్ నుంచి కాల్వకట్ట వరకు సుమారు 2 కిలోమీటర్లు ఆయన నడిచినట్లు చెప్పారు. అర్ధరాత్రి సమయంలో కాలువలోకి దూకి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఫోన్ సిగ్నల్ ఆధారంగా ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఒక వ్యక్తి నీళ్లలో దూకినట్లుగా పెద్దగా శబ్దం వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. తండ్రి ఆచూకీ కోసం బుధవారం ఆయన కుమారులు ఏలూరు కాల్వ కట్టపైనే ఎదురుచూశారు. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది కేసరపల్లి నుంచి విజయవాడ వైపు గాలిస్తున్నారు. రెండు బోట్లలో 80 మంది సిబ్బంది ఇందుకోసం పనిచేస్తున్నారు.

---

### జగన్ కపట నాటకాలకు కాలం చెల్లింది

# మండిపడ్డ మంత్రి లోకేష్

- హింస, అవినీతిపై జగన్ మాట్లాడటమా
- ఫేక్ ప్రచారాలు జనం నమ్మరు
- ప్రజల రక్షణకు కట్టుబడిన ప్రభుత్వం ఇది
- ఏ ఘటననూ ఉపేక్షించం, నిందితులెవరినీ వదలం

అమరావతి (చైతన్యరథం): హింస, విధ్వంసం, అరాచకం, అన్యాయం,అక్రమం, అవినీతిగురించి వైఎస్‌జగన్ మాట్లాడడం రోత పుట్టిస్తోందని విద్యా, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. రాష్ట్రంలో బాధితులనే నిందితులు చేసి గవర్నమెంట్ టెర్రరిజానికి పాల్పడిన ఆ కటిక రోజులు పోయి నెలదాటిందన్నారు.మిగిలిన ఆఅరా చకపు ఆనవాళ్లను కూడా కూటమి ప్రభుత్వం కూకటివేళ్లతో పెకిలించి వేస్తోంది. ప్రజా తీర్పుతో ఉనికి కోల్పోయిన జగన్... తాను పేటెంటు పొందిన ఫేక్ ప్రచారాలతో అబద్ధపు పునాదులపై మళ్లీనిలబడాలని చూస్తున్నాడు. అందుకే రాష్ట్రంలో ఎక్కడ ఏం జరిగినా హత్యా రాజకీయాలంటూ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నాడు. శవాలతో రాజకీయాలు చేసే మీ విష సంస్కృతికి ప్రజలు ఇచ్చిన తీర్పే మొన్నటి ఎన్నికల ఫలితాలు అని ఇంకా అర్థం చేసుకోకపోతే ఎలా? నేరాలుచేసి...మళ్లీ వాటిని వేరేవారిపై నెట్టడం అనే మీ కపట నాటకాలకు కాలం చెల్లింది. ప్రజల రక్షణకు కట్టుబడి ఉన్నాం. ఏ ఘటననూ ఉపేక్షించేది లేదు... ఏ నిందితుడినీ వదిలేది లేదు. బెంగళూరు యలహంక ప్యాలెస్‌లో కూర్చుని ఇక్కడ కుట్రలు అమలు చేయాలంటే కుదరదు. మీ హెచ్చరికలకు భయపడే ప్రభుత్వంకాదు...ప్రజలకు, వారి మాన ప్రాణాలకు జవాబుదారీగా ఉండే ప్రజా ప్రభుత్వం ఇది అని లోకేష్ స్పష్టం చేశారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు కఠినచర్యలు

- అరాచక శక్తులను ఉపేక్షించే ప్రసక్తే లేదు
- బాలికలపై అత్యాచారాలను అధ్యయనం చేస్తున్నాం
- స్పెషల్ డ్రైవ్‌కు ఆయా శాఖలతో కమిటీలు వేస్తాం
- విద్యార్థినులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తాం
- హోంమంత్రి వంగలపూడి అనిత



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఆటంకం కలిగించేందుకు అరాచక శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని, అలాంటి వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని హోం మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. నేరస్తులను దండించే విషయంలో పార్టీలు, కులాలను పరిగణనలోకి తీసుకునే ప్రసక్తే లేదని, శాంతి భద్రతల పరిరక్షణకోసం కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. సామాన్య ప్రజల జీవనానికి ఎటువంటి ఆటంకం కలగకుండా పోలీసులు రక్షణ కల్పించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నామని, ఎక్కువగా దగ్గరి బంధువుల ద్వారానే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. మహిళా, శిశుసంక్షేమ,విద్యా, పోలీసు శాఖల సమన్వయంతో స్పెషల్ డ్రైవ్‌కు కమిటీని నియమించి విద్యార్థినులతో పాటు తల్లిదండ్రులకు కూడా అత్యాచారాలకు ఆస్కారం ఉన్న కారణాలపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

---

### గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణకు

# కట్టుదిట్టమైన చర్యలు

- ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో గంజాయి సాగుపై గట్టి నిఘా
- నియంత్రణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్
- విద్యాలయాల ప్రాంగణాల్లో ప్రత్యేక నిఘా, విద్యార్థులో పరివర్తనకు చర్యలు
- డీ-అడిక్షన్ కేంద్రాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి
- సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్ స్పష్టీకరణ
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో వర్చువల్ సమావేశం



అమరావతి(చైతన్యరథం):(రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం, నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్)నీరభ్‌కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన గురువారం ఢిల్లీలో నార్కో-కో ఆర్డినేషన్ సెంటర్ (NCORD) 7వ అపెక్స్ లెవెల్ సమావేశం జరిగింది. అన్ని రాష్ట్రాల సీఎస్‌లు, డీజీపీలు, ఇతర అధికారులు వర్చువల్‌గా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆపరేషన్ పరివర్తనపేరిట గంజాయి,ఇతర మాదకద్రవ్యాల వినియోగం నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని చెప్పారు. ముఖ్యంగా ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో గిరిజనులు గంజాయి సాగు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. నియంత్రణకు సంబంధించి ప్రత్యేక టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేయడంతో పాటు పెద్దఎత్తున చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోంమంత్రికి వివరించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగంపై నిషేధానికి సంబంధించి వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడంతోపాటు విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు తీసుకువచ్చేందుకు తగినచర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. అదేవిధంగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను సరఫరా చేసే వారిపై గట్టి నిఘా ఉంచుతున్నామని, ఇందు కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్సును ఏర్పాటు చేశామని సీఎస్ వివరించారు.

ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో ఆర్‌ఓఎఫ్ఆర్ పట్టా భూముల్లో గిరిజనులు గంజాయి సాగు చేయకుండా ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించే పంటలు పండించే విధంగా చైతన్యం తీసుకురావడంతో పాటు కాఫీ, రాగి, నిమ్మ, నారింజ వంటి విత్తనాలను పంపిణీ చేస్తున్నామని సీఎస్ తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన రాష్ట్ర, జిల్లా స్థాయిన కోర్డు (NOCORD) కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల సేవనం వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకువచ్చేందుకు వివిధప్రచార మాధ్యమాల ద్వారా.. పాఠశాలలు, కళాశాలల్లో పెద్దఎత్తున అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సీఎస్ వివరించారు.

### కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి: అమిత్ షా

అంతకు ముందు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఢిల్లీ నుండి వీడియో సమావేశం ద్వారా మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా వివిధ పాఠశాలలు,కళాశాలలు, వసతి గృహాల్లో విద్యను అభ్యసించే విద్యార్థుల వ్యక్తిగత ప్రవర్తనలో పెద్ద ఎత్తున మార్పులు తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో సీఎస్, డీజీపీలు, జిల్లా స్థాయిలో కలెక్టర్,ఎస్పీలు గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల సరఫరా నియంత్రణపై నిరంతరం పర్యవేక్షించడంతో పాటు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకుగాను వివిధ సంఘాలు, సంస్థలను దీనిలో పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని చెప్పారు. అంతకు ముందు మాదక ద్రవ్యాలకు సంబంధించి 14446 నంబరుతో కూడిన నేషనల్ డీ-అడిక్షన్ హెల్ప్ లైన్ కేంద్రాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా లాంఛనంగా ప్రారంభించారు.

కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా వీడియో సమావేశంలో మాట్లాడుతూ డ్రగ్స్ రహిత భారతదేశం లక్ష్యంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరోను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు, సరఫరా నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఇందులో భాగంగా ప్రజల్లో విస్తృత అవగాహనకు కృషిచేస్తున్నట్టు తెలిపారు. ఇందుకుగాను బ్రహ్మకుమారీలు, ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఇస్కాన్ వంటి పలు ఆధ్యాత్మిక సంస్థలతో అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నామని వివరించారు. పలు కేంద్ర కారాగారాల్లో డీ-అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని భల్లా పేర్కొన్నారు.

ఈ వీడియో సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణ బాబు, పీసీసీఎఫ్ చిరంజీవి చౌదరి, సీఐడీ అదనపు డీజీ రవిశంకర్ అయ్యన్నార్,హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్, సెబ్ డీఐజీ ఎం.రవి ప్రకాశ్, డీఎంఈ డా.నర్సింహం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం

## కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడిని కలిసిన కరణం మల్లీశ్వరి



ఒలింపిక్ పతక గ్రహీత కరణం మల్లేశ్వరి గురువారం ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిని కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళంలో అంతర్జాతీయ ప్రమాణాలతో వెయిట్ లిఫ్టింగ్ అకాడమీని స్థాపించాలని ఆమెను మంత్రి కోరారు. అందుకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తామని, అవసరమైన భూమి అందిస్తామని మంత్రి తెలిపారు. మంత్రి ప్రతిపాదనకు మల్లీశ్వరి సానుకూలంగా స్పందించారు. అలానే కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడిని కలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. క్రీడల పట్ల ఆయనకున్న ఆసక్తికి, క్రీడల అభివృద్ధికి ఆయన ఆలోచనలను విని చాలా సంతోషించినట్లు మల్లీశ్వరి తెలిపారు.

## మిగిలిన మూడు శ్వేతపత్రాలు అసెంబ్లీలోనే

అమరావతి: మిగిలిన మూడు శ్వేతపత్రాలను అసెంబ్లీలోనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గత వైసీపీ ప్రభుత్వ విధ్వంసం, అరాచకాలపై మొత్తం ఏడు శ్వేతపత్రాలు విడుదల చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు పోలవరం, రాజధాని అమరావతి, విద్యుత్, సహజ వనరుల దోపిడీపై శ్వేతపత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేశారు. శాంతిభద్రతలు, ఆర్థిక, ఎక్సైజ్ శాఖలపై శ్వేతపత్రాలను విడుదల చేయాల్సిఉంది. ఈ మూడు శ్వేతపత్రాలను అసెంబ్లీలోనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది.

## వాగులో గల్లంతైన ఐదుగురు క్షేమం



వేలేరుపాడు: వాగులో కారు కొట్టుకుపోగా అందులోని ఐదుగురు క్షేమంగా బయటపడ్డారు. భారీ వర్షాలతో ఏలూరు జిల్లాలో వాగులు పొంగుతున్నాయి. ఈ క్రమంలో వేలేరుపాడు మండలంలో ఓ కారు వాగులో కొట్టుకుపోయింది. అశ్వారావుపేట నుంచి వేలేరుపాడు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కొట్టుకుపోయిన కారులో ఇద్దరు మహిళలు సహా ఐదుగురు ఉన్నారు. రక్షించాలని వారంతా హాహాకారాలు చేసినట్లు స్థానికులు తెలిపారు. వారు పోలీసులకు సమాచారమిచ్చారు. కారులో ఉన్నవారిని డ్రైవర్ రామారావు, జ్యోతి, గద్దం కుందనకుమార్, సాయి జ్యోతి, గద్దం జగదీశ్‌కుమార్‌గా గుర్తించారు. కొద్దిదూరం వెళ్లాక కారు నుంచి బయటకు వచ్చి వాగులోని పొదల్లో ఆ ఐదుగురూ చిక్కుకున్నారు. బాధితులను అతికష్టం మీద గ్రామస్థులు, పోలీసులు ఒడ్డుకు తీసుకొచ్చారు.

అంతకుముందు కారులోని వారిని రక్షించేందుకు ఎన్డీఆర్ఎఫ్, గజ ఈతగాళ్లను రప్పించేందుకు పోలీసులు చర్యలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు సీఎంవో అధికారులు...ఏలూరు జిల్లా కలెక్టర్, ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులు, ఇతర శాఖల అధికారులతో మాట్లాడారు. ఘటన జరిగిన ప్రాంతానికి సహాయక బృందాలను తక్షణమే తరలించాలని, అవసరమైతే హెలికాప్టర్ తెప్పించి ప్రమాదంలో చిక్కుకున్న కుటుంబాన్ని కాపాడాలని ఆదేశించారు. అయితే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది వచ్చే లోపే... స్థానికుల సహాయంతో బాధితులను పోలీసులు ఒడ్డుకు చేర్చారు.

# శ్రీకాకుళం జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం

- కోడి రమ్మూర్తి స్టేడియం పనులను పరిశీలించిన మంత్రి అచ్చెన్నాయుడు
- స్టేడియంను ఏడాదిలోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ



శ్రీకాకుళం(చైతన్యరథం): జిల్లా కేంద్రంలోని కోడి రమ్మూర్తి స్టేడియంను ఏడాదిలో పూర్తి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గత ప్రభుత్వం స్టేడియం పనులను గాలికి వదిలేసిందని, ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాతదానిని పూర్తిచేసే చర్యలు ప్రారంభించడం జరిగిందన్నారు. కోడిరామ్మూర్తి స్టేడియం పనులు పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్‌కి రెండేళ్ళ సమయం ఉన్నప్పటికీ తొమ్మిది నెలలో పూర్తి చేయాలని కోరామని, కాంట్రాక్టర్ సైతం ఏడాదిలో పనులు పూర్తిచేస్తామని హామీనిచ్చారన్నారు. శ్రీకాకుళంలోని కోడిరామ్మూర్తి స్టేడియం పునఃనిర్మాణ పనులను ఆయన స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి గురువారం లాంచనంగా ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్అండ్‌బి, క్రీడాశాఖ అధికారులు, కాంట్రాక్టర్‌తో కలిసి సమీక్షించారు. స్టేడియం ఆవరణలో కలియ తిరిగి ఇప్పటి వరకూ జరిగిన పనులు, పూర్తయ్యేందుకు ఇంకా జరగాల్సిన పనులపై ఆరా తీసారు. అనంతరం రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ... శ్రీకాకుళంలో రెండు ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నారన్నారు. అందులో ప్రధానమైనది కోడిరామ్మూర్తి స్టేడియం కాగా ఏడాదిలోగా దానిని పూర్తి చేస్తే విదంగా పనులు ప్రారంభించామన్నారు. అలాగే శ్రీకాకుళం ఆమదాలవలస ప్రధాన రహదారి పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసే చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్తరోడ్డు జంక్షన్ నుంచి వాకలవలస వరకూ యుద్ధప్రాతిపదికన పనులు చేసేందుకు అత్యవసరం రూ.కోటి నిధులు ఇచ్చామన్నారు. ఈ రెండు పనులపై ప్రతివారం సమీక్ష నిర్వహిస్తానన్నారు. వెనుకబడ్డ శ్రీకాకుళం జిల్లా అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. పెండింగ్ పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. గత ఐదేళ్లలో వంశధార నుంచి చుక్క నీరు పలాస, వజ్రపు కొత్తూరులకు అప్పటి పాలకులు ఇవ్వలేక పోయారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చీ రాగానే రూ.90లక్షలతో 1.70లక్షల ఎకరాలకు నీరివ్వడం ఎంతో తృప్తినిచ్చిందని చెప్పారు. తొమ్మిది శాఖలు నిర్వహిస్తున్న మంత్రిగా జిల్లా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని మూలపేట పోర్టు పూర్తిచేసి, అక్కడే మినీ ఎయిర్‌పోర్ట్ నిర్మిస్తామని అన్నారు. ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, కొత్త గిడ్డంగులు నిర్మిస్తామని, మూలపేటలో రైతులు, జిల్లాలోని మత్స్యకారుల సమస్యలు పరిష్కరించి, వలసలు నివారిస్తామని వివరించారు. జిల్లా తలసరి ఆదాయాన్ని పెంచి... రాష్ట్రంలో నెంబర్ వన్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు, ఆర్ అండ్ బి ఎ జాన్ సుధాకర్, డిఎస్‌డిఓ జి.శ్రీధర్, వివిధ క్రీడాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విజయసాయి దురాగతాలకు లెక్కలేదు

- మీడియాపై నిందలు సరికాదు
- ఐదేళ్లు సెక్రటేరియట్‌కు రాకుండా ముఖం చాటేసిన జగన్
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విమర్శలు



నెల్లూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి గత ఐదేళ్లలో ఎన్నో దురాగతాలు చేశారని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి రామనారాయణరెడ్డి విమర్శించారు. నెల్లూరులో గురువారం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ పలు కేసుల్లో ఏ 2గా ఉన్న వైసీపీ నాయకుడు, ఎంపీ విజయసాయిరెడ్డి ఏ 1గా మారేందుకు విశాఖ పట్నంలో పలు చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేశారన్నారు. ఏ 2గా ఉంటే నామోషీగా భావించి ఏ 1 గా మారేందుకు అనేక తప్పులు చేశారని ఆనం ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందే ఏ 2 గురించి నేను చెప్పాను. ఆయన తండ్రి కూడా ఏ 2నే. ఆయన ఒక హత్య కేసులో ముద్దాయిగా ఉన్నారు. ఇలాంటి దుర్మార్గపు నాయకులు మనకు అవసరమా? ఐదేళ్లలో ఎన్నో దురాగతాలు చేశారు. నెల్లూరు ప్రజలు ఆయనను ఓడించి మంచి పని చేశారు. పాత్రికేయ సమావేశంలో తన మీద నిందలు వేసిన వారి గురించి మాట్లాడకుండా మీడియా గురించి బూతులు తిట్టటం ఏమిటని ఆనం ప్రశ్నించారు. ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడియా ప్రతినిధుల పట్ల ఎంపీ విజయసాయి రెడ్డి వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయని విమర్శించారు. విజయ్‌సాయిరెడ్డి విమర్శలను నిరసిస్తూ ఆయన నిర్వహించే సమావేశాలకు మీడియా ప్రతినిధులు వెళ్లకుండా ఉంటే మంచిదని ఆనం పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల గురించి గతంలో విజయసాయి ఎన్నో నీచమైన ట్వీట్లు వేశారు. అప్పుడు కుటుంబ విలువలు గుర్తుకు రాలేదా? శాంతి అనే ఉద్యోగి దేవదాయ శాఖలో సహాయ కమిషనర్‌గా ఉన్నారు. ఆమె ఇప్పటికే సస్పెన్షన్‌లో ఉన్నారు. 2019లో సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికయిన ఆమెకు విశాఖలో పోస్టింగ్ ఇచ్చారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆమెపై వచ్చిన ఆరోపణలపై కమిషనర్ స్థాయి అధికారులు విచారణ చేసి సస్పెండ్ చేశారు. ఆమెకు రాజకీయ నేతలతో సంబంధాలు ఉన్నాయి. విధి నిర్వహణలో అవినీతికి పాల్పడ్డారు. విజయవాడలో విల్లా కొనుక్కోవాలని కమిషనర్‌కు అనుమతి కోసం దరఖాస్తు చేశారు అందుకు కమిషనర్ అనుమతి ఇవ్వలేదు. అపార్ట్‌మెంట్ కొనుగోలుకు అనుమతించారు. విశాఖపట్నంలో విజయసాయిరెడ్డి చేసిన రెవెన్యూ దందాల్లో.. రెవెన్యూ న్యాయవాది సుభాష్, శాంతి పాత్ర ఉందని మాకు సమాచారం అంది. ప్రభుత్వ భూములతో పాటు దేవాదాయశాఖ భూములను కూడా అక్రమంగా కొల్లగొట్టారని ఆరోపణలు ఉన్నాయి. వీటిపై కూడా విచారణ చేయిస్తున్నాం. దేవాదాయశాఖ భూములను నిబంధనలకు విరుద్ధంగా 99 సంవత్సరాల లీజుకు కూడా ఇచ్చారు. నివేదికలు వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు అనుమతితో తదుపరి చర్యలు తీసుకుంటామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

### రాబోయే రెండేళ్లలో అద్భుతమైన రాజధాని

రాబోయే రెండు సంవత్సరాల్లో అద్భుతమైన రాజధానిగా అమరావతిని నిర్మిస్తాం. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పరిపాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. అన్ని వ్యవస్థల్లో అవినీతి చోటు చేస్తుందన్నారు. వాటిని వెలికితీసి శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నామని ఆనం తెలిపారు.

గత ఐదేళ్లు కనీసం ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని కూడా లేదని, రాజధాని ఎక్కడ అని అడుగుతారన్న భయంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కనీసం సెక్రటేరియట్‌కి కూడా రాలేదన్నారు. ఆయన మంత్రివర్గ సహచరుల పరిస్థితి కూడా ఇదే విధంగా తయారయిందన్నారు. అమరావతి నిర్మాణానికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అమరావతిలో జంగిల్ క్లియరెన్స్‌కి 36కోట్ల రూపాయలతో పనులను చేపడుతున్నామన్నారు. గత ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలను పెంచబోమని ఎన్నికల్లో హామీ ఇచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 15సార్లు విద్యుత్ చార్జీలను పెంచిందని పేదలపై మోయలేని భారాలను మోపిందని ధ్వజమెత్తారు. ప్రజలకు తమ ఆస్తులపై హక్కులు కోల్పోయేలా ల్యాండ్ టైటాలింగ్ యాక్ట్ అనే భయంకరమైన చట్టాన్ని తీసుకొని వచ్చిందన్నారు. ఈచట్టాన్ని తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో సహజ వనరులను యథేచ్ఛగా దోచుకున్నారని, ఇసుక, సిలికా, క్వార్ట్జ్.. ఇలా దేనినీ వదల లేదన్నారు.

## వినుకొండ ఘటనతో పార్టీలకు సంబంధం లేదు

**- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి**

అమరావతి(చైతన్యరథం): వినుకొండ పట్టణంలో జరిగిన హత్యతో టీడీపీకి ఎటువంటి సంబంధం లేదని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ స్పష్టం చేశారు.

వినుకొండ ఘటనకు కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న వ్యక్తిగత కక్షలే కారణమని, దయచేసి పార్టీల రంగు పులమవద్దని హితవు పలికారు. శవ రాజకీయాలు వైసీపీకి పేటెంట్ హక్కు అని, సొంత బాబాయిని మర్డర్ చేసి నారాసుర రక్త చరిత్ర అని ప్రచారం చేసి, రాజకీయ లబ్ధి పొందిన జగన్‌రెడ్డి ఇప్పుడు కూడా అదే విధంగా కపట నాటకాలు ఆడుతున్నారన్నారు.

ఆయన తప్పుడు ఆరోపణలను ప్రజలు నమ్మబోరన్నారు. రాజకీయ స్వార్థం కోసం వైసీపీ నేతలు ఎంతకైనా దిగజారుతారని, ప్రజలందరూ సంయమనంగా ఉండాలని కోరారు.

చైతన్యరథం

# క్యూ కట్టిన వైసీపీ బాధితులు





మంగళగిరి(చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం రాష్ట్ర మంత్రులు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతుల స్వీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా రెండోరోజు గురువారం మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు తమ సమస్యలను చెప్పు నేందు కు తరలివచ్చారు. గ్రీవెన్స్‌కు మొత్తం 130 వరకు వినతులు రాగా అందులో ముఖ్యంగా వైసీపీ నాయకుల భూకబ్జాలు, భూ వివాదాలు, అక్రమ కేసులే అధికంగా ఉన్నాయి.

- జగన్ పాలనలో భూ కబ్జాలు, అరాచకాలపై ఫిర్యాదులు
- ఐదేళ్లలో ప్రజలను ఎంతగా హింసించారో అర్థమవుతోంది
- బాధితులకు అండగా ఉంటాం..ప్రతి సమస్యను పరిష్కరిస్తాం
- వినతుల స్వీకరణలో మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ భరోసా

### కాటసాని, ఇతర నేతల భూకబ్జాలపై ఫిర్యాదు

పాణ్యం నియోజకవర్గంలో మాజీఎమ్మెల్యే కాటసాని నకిలీ పత్రాలు సృష్టించి భూకబ్జా చేశారని, విజయవాడ వెస్ట్ నియోజకవర్గంలో బెంగళూరుకు చెందిన శైలజ ల్యాండ్‌ను ఆక్రమించుకున్నారని, కనిగిరి నియోజక వర్గం చెర్లోపల్లికి చెందిన రైతు భూమి, మదనపల్లిలో మరో రైతు భూమిని వైసీపీ నాయకులు ఆక్రమించు కున్నారని ఫిర్యాదులు వచ్చాయి. ఈ సమస్యలు విన్న మంత్రి వాటిని పరిష్కరించాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. తిరుపతికి చెందిన బయ్యన్న భూ వివాదం గురించి ఎస్పీతో మాట్లా డి పరిష్కరించాలని ఆదేశించారు.

### హోంమంత్రి దృష్టికి హత్య కేసు

నరసరావుపేటకు చెందిన టీడీపీ మైనారిటీ నాయ కుడి హత్య కేసులో కావాలని పలువురిని కేసు నుంచి తప్పించడంపై స్థానిక సీఐతో మాట్లాడటంతోపాటు హోంమంత్రి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. పులి వెందుల నియోజకవర్గంలో శివప్రసాద్ రెడ్డి అనే టీడీపీ కార్యకర్తను వైసీపీ నాయకులు హింసిస్తున్న విషయాన్ని స్థానిక ఇన్‌చార్జి బీటెక్ రవి దృష్టికి తీసుకెళ్లి పరిష్క రించమని చెప్పారు. షరీఫ్ అనే సీనియర్ కార్యకర్తకు గుండె సమస్యకు సంబంధించి ప్రతి నెలా 5000 ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఎన్టీఆర్ ట్రస్ట్ నుంచి అందిం చేలా మాట్లాడారు. అంతేకాకుండా పలు సమస్యలపై నేరుగా సంబంధిత అధికారులకు ఫోన్లు చేసి పరిష్క రించాలని ఆదేశించారు.

### ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ వైసీపీ నాయకుల అరాచకాలు,దోపిడీలపై అధిక సంఖ్య లో ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం పరి ష్కరించగల ఫిర్యాదులను ఆయా శాఖలకు పంపించి వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసు కుంటున్నట్టు చెప్పారు. మరికొన్ని సమస్యలను అక్కడి కక్కడే పరిష్కరించినట్టు వివరించారు. పార్టీ పరంగా పదవులు కోరుతూ కొన్ని దరఖాస్తులొచ్చాయని, వాటిని కూడా పరిశీలించి కష్టపడ్డ వారికి ఖచ్చితంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

---

# వైసీపీ భూతానికి చంద్రబాబు సమాధి కట్టారు

- అరుంధతిలో పశుపతిలా సమాధి నుంచే మళ్లీ ఫేక్ ప్రచారాలు
- కూటమి ప్రభుత్వాన్ని ఇరికించేందుకు కుట్రలు చేస్తున్నారు
- హత్యలు, అరాచకాలంటూ అబద్ధాలు ఆడుతున్నారు
- వైసీపీ పెంచి పోషించిన గంజాయి, డ్రగ్స్‌తోనే నేరాలు
- ట్యాబ్‌లతో మైనర్లు అత్యాచారాలు చేసే దుస్థితికి తెచ్చారు
- పిల్లలకు విషం పెట్టి చంపి టీడీపీపై తోసినా ఆశ్చర్యం లేదు
- గత ఐదేళ్లలో వారి అరాచకాలు, హత్యలకు లెక్కే లేదు
- జగన్ పాలనలో 600 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు బలి
- సమాధిలో భూతాలను బయటకు రానిస్తే రక్తం తాగుతాయి
- ఏపీని స్మశానం చేయడానికే దుష్ప్రచారాలకు పూనుకుంది
- బాబు వచ్చాక ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నారు
- ప్రజల్లో కూటమికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే విమర్శలు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ ధ్వజం

మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ పెంచి పోషించిన గంజాయి, డ్రగ్స్‌తోనే రాష్ట్రంలో విచ్చలవిడిగా నేరాలు జరుగుతున్నాయని టీడీపీ రాష్ట్రఅధికార ప్రతినిధి మహా సేన రాజేష్ మండిపడ్డారు. వైసీపీ నేరాలకు పునాది వేసిందని... కమీషన్ల కోసం కక్కుర్తి పడి అందించిన ట్యాబ్‌లలో నీలిచిత్రాలను చూస్తూ బడులకువెళ్లే మైనర్లు కూడా అత్యాచారాలు చేస్తున్నారని.. మళ్లీ సిగ్గులేకుండా రాష్ట్రంలో ఏమూలన ఏ నేరం జరిగినా టీడీపీకి అంట గడుతున్నారని ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ జాతీ య ప్రధాన కార్యాలయంలో గురువారం విలేఖరుల సమావేశంలో వైసీపీ ఫేక్ ప్రచారాన్ని తిప్పికొట్టారు.

### ప్రేతాత్మలా సమాధిలో నుంచే దుష్ప్రచారాలు

తప్పుడు ప్రచారంతోనే వైసీపీ పుట్టింది, బతుకు తోంది. అరుంధతి సినిమాలో పశుపతి అరాచకాలను తట్టుకోలేక అతడిని బతికి ఉండగానే సమాధి చేశారు. అంతకంటే ఘోరమైన వైసీపీని ప్రజల సహకారంతో చంద్రబాబు సమాధి చేశారు. నేడు వైసీపీ కూడా ప్రేతాత్మలా ఆ సమాధి నుంచి బయటకు రావడానికి దుష్ప్రచారాలను మొదలు పెట్టింది. హత్యాచారాలు, దారుణాలు జరిగిపోతున్నాయంటూ గగ్గోలు పెడుతు న్నారు. వైసీపీ భూతాలను సమాధిలో నుంచి బయటకు రానిస్తే ఏపీని స్మశానం చేసేస్తాయి. ప్రజల రక్తం తాగుతాయి. చంద్రబాబు అధికారం చేపట్టాక రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛావాయులు పీల్చుకుంటున్నారు.

### ప్రజలు ఛీకొట్టినా వైసీపీ నేతలకు బుద్ధి రాలేదు

కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఉన్న యువతకు భవిష్యత్‌పై కొత్త ఆశలు చిగురించాయి. ఒకవైపు పోలవరం నిర్మాణం, మరోవైపు రాజధాని నిర్మాణ పనులు ఊపం దుకున్నాయి. అలాగే వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం లేదని, దానికి మైన్స్ కూడా కేటాయిస్తామని కేంద్రమంత్రులే వచ్చి ప్రకటనలు ఇస్తున్నారు.

ఇప్పుడు రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుంటే నాశనం చేయాలని ఆ సమాధిలో ఉన్న వైసీపీ భూతం మళ్లీ తప్పుడు ప్రచారం మొదలు పెట్టింది. నాడు కోడికత్తి డ్రామాకు తెరతీసి అది చంద్రబాబు చేయించారని అబద్ధాలు ప్రచారం చేశారు. అలాగే సొంత బాబాయిని గొడ్డలితో నరికి చంపి చంద్ర బాబుకు అంటగట్టిన అబద్ధాల కోరులు ఈ వైసీపీ నేతలు. అందుకే 11 సీట్లకు పరిమితం చేసి ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా వారికి బుద్ధి రావడం లేదు. ప్రమాదంలో డివైడర్‌కు ఢీకొట్టి చనిపోయినా అది టీడీపీ చేసిన హత్యే అంటూ తప్పుడు ప్రచారం చేస్తు న్నారు. ఎవరైనా కుటుంబ కలహాలతో ఉరివేసుకున్నా దానిని టీడీపీకి రుద్దుతున్నారు. ఈ తప్పుడు ప్రచారా లను చూస్తుంటేనే సిగ్గుగా ఉంది.

### ఫీజు బకాయిలు కట్టి లోకేష్ అండగా నిలిచారు

రూ.3000 కోట్ల ఫీజు బకాయిలు కట్టకుండా విద్యార్థులను వైసీపీ ఇబ్బంది పెడితే నారా లోకేష్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే ఆ సమస్యను పరిష్కరించారు. దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రత్యేక జీవోను తీసుకువచ్చి వారికి న్యాయం చేసిన గొప్ప వ్యక్తి నారా లోకేష్. 25 మంది కోసం కూడా ప్రభుత్వం దిగివస్తది అని కూటమి ప్రభుత్వం నిరూ పించింది. ఈ రాష్ట్రంలో ఉన్న పౌరుల శ్రేయస్సు కోసం పాటుపడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. కువైట్‌లో ఒక్క వ్యక్తి బాధ పడుతుంటే చలించిపోయిన వ్యక్తి లోకేష్ అతడిని ఇం టికి చేర్చేందుకు కృషిచేశారు. ఒక వ్యక్తి అయినా.. రాష్ట్రంలోని ఏ ఒక్క కుటుంబమైనా ఈ ప్రభుత్వానికి ఎంత ముఖ్యమో ఈ ఘటనతో అర్థం చేసుకోవచ్చు.



### వైసీపీ పాలనలో వ్యవస్థలను భ్రష్టు పట్టించారు

ఎన్‌సీఆర్‌బీ రిపోర్ట్ ప్రకారం ప్రతి గంటకు దేశంలో మూడు హత్యలు జరుగుతున్నాయి. సంవత్సరానికి 28 వేల హత్యలు జరుగుతున్నాయి. వైసీపీ హయాంలో జరిగిన నేరాలు వేరు. దేశంలో జరుగుతున్న నేరాలు వేరు. వైసీపీ హయాంలో మనకు ఏవైతే రక్షణ వ్యవస్థగా ఉన్నాయో పోలీసులు, లాయర్లు, ప్రజాపతినిధులు నేరాలకు పాల్పడ్డారు. వైసీపీ పాలనలో కంచే చేనును మేసింది. రాజమండ్రిలో మార్గాని భరత్ తన జీబును తానే తగల బెట్టుకుని దానిని టీడీపీపై రుద్దాడు. తూర్పుగోదావరిలో అంబేద్కర్ విగ్రహాలపై దాడి చేసి టీడీపీ నేతలపై తప్పుడు ప్రచారం చేశారు. డాగ్ స్క్వాడ్‌తో విచారణ చేస్తే వైసీపీ నేతలు అరెస్టు అయ్యారు. కూటమి ప్రభుత్వాన్ని ఎలాగైనా బద్నాం చేయడానికి చూస్తున్నారు. దాని కోసం వాళ్లే చిన్న పిల్లలు తినే ఆహారంలో విషం కలిపినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు.

### మా నాయకులు నేరాలను ప్రోత్సహించరు

చంద్రబాబు, లోకేష్‌లు నిరంతరం అభివృద్ధి వైపే పయనం సాగిస్తున్నారు. (కక్షసాధింపు చర్యలకు ప్రోత్సహించరు. అలా ప్రోత్సహించి ఉంటే టీడీపీ కేంద్ర కార్యాలయం మీద దాడి చేసినప్పుడే ఏ ఒక్కడూ ఈ రోజు ప్రాణాలతో ఉండేవాడు కాదు. మా నాయకుడు ఒక దెబ్బపడైనా ప్రజల వైపు నిలబడాలని తిరిగి దాడులు చేయకూడదని చెప్పారు. వైసీపీ వాళు నేరస్తులు కాబట్టే నేరాలే చేస్తారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టారు. లోకేష్‌పై రాళ్లతో దాడులు చేయించి చంపాలనిచూశారు. భువనేశ్వరమ్మ మీద ఆరోపణలు చేశారు. వైసీపీ నేతలు దారుణమైన నేరస్తులు.. జగన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి, అనంతబాబు, అంబటి, గోరంట్ల లాంటి నేతలు హత్యలు, అమ్మాయి లతో అసభ్య ప్రవర్తలకు పాల్పడుతూ ఘోరమైన నేరాలు చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకెళు తుంటే నేరాంధ్రప్రదేశ్‌గా మారి పోయిందని టీడీపీని క్విట్ చేయాలని సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు.

### 600 మంది ఎస్సీ, బీసీ, మైనార్టీలను చంపారు

వైసీపీ చేస్తున్న మైనింగ్ మాఫియాను అడ్డు కున్నందుకు, అక్రమాలను ప్రశ్నించినందుకు వైసీపీ పాలనలో 600మంది ఎస్సీ, బీసీ, మైనార్టీ లను చంపారు. వాటిపై టీడీపీ వద్ద పక్కా ఆధారా లు ఉన్నాయి. పిన్నెల్లి అనే వ్యక్తి ఒక్కడే ఎనిమిది మంది టీడీపీ కార్యకర్తలను చం పించాడు. 79 దాడులు చేయించాడు. అందులో 51 ఘటనలు ఎస్సీ, ఎస్టీలపైనే జరిగాయి. కూటమి వచ్చాక కూడా 8మంది టీడీపీ కార్యకర్తలను వైసీపీ నేత లు హత్య చేశారు. దానిని తప్పుదోవ పట్టించ డానికి, విజయసాయిరెడ్డిపై వస్తున్న అక్రమ సంబంధాల ఆరోపణల టాపిక్‌ను డైవర్ట్ చేయడానికి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. దయచేసి ప్రజలు వైసీపీ తప్పుడు ప్రచారాన్ని నమ్మి చంద్రబాబు సమాధి చేసిన వైసీపీ భూతాలను మళ్లీ బయటకు రానివ్వద్దని పిలుపునిచ్చారు.

# మున్సిపాలిటీల్లో డ్రైన్ల పూడికతీతకు రూ.50 కోట్లు

- సీజనల్ వ్యాధుల నియంత్రణకు, తాగునీరు కలుషితం కాకుండా చర్యలు
- ఆగస్ట్ 15న అన్న క్యాంటీన్లు ప్రారంభం
- ఏఐఐబీ ప్రాజెక్టు మరో రెండేళ్లు పొడిగింపు
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని 106 మున్సిపాలిటీల్లో డ్రైన్ల పూడిక తీత పనులకు రూ.50 కోట్లను ప్రభుత్వం విడుదల చేసినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్దిశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. వచ్చే పది రోజుల్లో అన్ని డ్రైన్లలో వందశాతం పూడికతీత పనులు పూర్తిచేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించినట్లు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని 106 మున్సిపాల్టీలు, 17 మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ప్రస్తుత సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ మధ్య కాలంలో పిడుగురాళ్ల మున్సిపాలిటీలోని లెనిన్‌నగర్, మారుతీనగర్‌ల్లో డయేరియా కేసులు ఎక్కువగా నమోదు అయ్యాయని, అందుకు ఆయా ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఆర్.ఓ.ప్లాంట్లు, బోరు బావుల్లో కలుషితమైన నీటిని తాగడమే కారణమనే విషయాన్ని గుర్తించి, వాటిని ఆపివేయడం వల్ల డయేరియా తగ్గిందన్నారు. ఆ మున్సిపాలిటీలో తాగునీరు సరఫరా చేసే ఏడు మోటారు బావుల భూగర్భ పైపుల్లో లీకేజీలు ఉండటం వల్ల వాటిని మరమ్మతుల కోసం తాగునీటి సరఫరాను తాత్కాలికంగా ఆపివేయడం వల్ల ఈ సమస్య ఉద్భవించిందని మంత్రి తెలిపారు. పైప్‌లైన్ల మరమ్మత్తు పనులు, డ్రైన్‌ల్లో పూడిక తొలగింపు పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్న నేపథ్యంలో కాచి చల్లార్చిన నీటినే తాగాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఆగస్ట్ 15న అన్న క్యాంటీన్లు ప్రారంభం

నిరుపేదలకు అతితక్కువ రేట్లకే నాణ్యమైన ఆహారాన్ని అహ్లాదకర వాతావరణంలో అందించే అన్నా క్యాంటీన్లను ఆగస్టు 15 నుండి రాష్ట్రంలో ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో 203 అన్నా క్యాంటీన్లను ప్రారంభించినప్పటికీ 183 క్యాంటీన్లు మాత్రమే అందుబాటులోకి వచ్చాయని,వాటి ద్వారా రోజుకి దాదాపు 2.25లక్షల మంది భోంచేసేవారని తెలిపారు. మిగిలిన 20 క్యాంటీన్లలో 18 క్యాంటీన్ల భవనాలు పూర్తవ్వగా, 2 క్యాంటీన్ల భవనాలు ప్రాథమిక దశలోనే నిలిచిపోయాయన్నారు. అయితే గత ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేసి వాటిలో కొన్నింటిని వార్డు సచివాలయాలుగా, మరి కొన్నింటిని స్టోర్ రూములుగా వినియోగించుకుందన్నారు. ఆయా భవనాలు అన్నింటినీ పూర్తి స్థాయిలో క్యాం



టీన్లుగా తీర్చిదిద్దేందుకు, అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను వచ్చే నెల 10వ తేదీ లోపు పూర్తి చేసేందుకు టెండర్లను కూడా ఖరారు చేశామన్నారు. గతంలో అక్షయ పాత్ర సంస్థ ఎంతో చక్కగా నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేసేదని, అదే తరహాలో, అదే రేట్లకు ఈసారి కూడా ఆహారాన్ని సరఫరా చేసేందుకు టెండర్లను కూడా స్వీకరించామన్నారు. వాటిని ఈ నెల 22 వ తేదీన తెరవనున్నట్లు మంత్రి తెలిపారు.

## ఏఐఐబీ ప్రాజెక్టు మరో రెండేళ్లు పొడిగింపు

ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు (ఏఐఐబీ) ప్రాజెక్టు గడువు జూన్ నెలాఖరుకు ముగిసిందని, మా ప్రభుత్వ విజ్ఞప్తిపై మరో నెల పాటు ఆ ప్రాజెక్టు గడువును బ్యాంకు పొడిగించిందన్నారు. అయితే ఆ గడువును మరో రెండేళ్ల పాటు పొడిగించాలని ప్రభుత్వం కోరినట్లు మంత్రి తెలిపారు.

గతంలో తమప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ 24 గంటల పాటు తాగునీరు అందించడంతోపాటు మురుగు నీటి పారుదల పైపులు, మురుగు నీటి శుద్ధి ప్లాంట్లు, వరద నీరు పారుదల కాలువలు ఏర్పాటు పనులను చేపట్టామన్నారు. దీని కోసం ఏఐఐబీ ద్వారా రూ.5,350 కోట్లు కేటాయించా మన్నారు. అయితే ఈ నిధుల్లో గత ప్రభుత్వం కేవలం రూ.240 కోట్లను మాత్రమే వెచ్చించి మిగిలిన నిధుల వినియోగానికి రాష్ట్ర వాటాను కేటాయించకుండా నిరుపయోగంగా వదిలేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయి ఉంటే కనీసం 50 శాతం మున్సిపాలిటీల్లో తాగునీటి సమస్య ఉండేది కాదన్నారు.

అదే విధంగా లక్ష లోపు జనాభా ఉన్న నగర పంచాయితీల్లో మౌలిక వసతుల మెరుగుకు అమృత్-1,2 దశల కింద ప్రాజక్టులను తమ ప్రభుత్వ హయాంలో చేపట్టగా, గత ప్రభుత్వం ఆ ప్రాజక్టులను కూడా నీరు గార్చిందన్నారు.తాము చేపట్టిన పనులను అసంపూర్తిగా వదిలేశారన్నారు. అమృత్-2 పథకం కింద పనులను ప్రారంభించకుండా వదిలేసిందన్నారు. ఆ పథకాలను పునరుద్ధరించి రాష్ట్రంలో వాటిని తిరిగి అమలు చేసేందుకు అవకాశం కల్పించాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు మంత్రి తెలిపారు.

# రాష్ట్రంలో రెండురోజుల పాటు భారీ వర్షాలు



- కోస్తాంధ్ర జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరిక
- ముందస్తుగా విపత్తుల నిర్వహణ శాఖ అప్రమత్తం
- లోతట్టు ప్రాంతాల ప్రజలకు హెచ్చరికల జారీ
- అత్యవసర సేవల కోసం టోల్ ఫ్రీ నెంబర్లు

అమరావతి(చైతన్యరథం): అల్పపీడనం ప్రభావంతో రానున్న రెండురోజుల పాటు కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, మిగిలిన ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశముందని వాతావరణశాఖ వెల్లడించింది. తీరప్రాంతాల్లో ఈదురుగాలులు వీచే సూచనలు ఉన్నాయని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. శుక్ర, శనివారాల్లో రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. భారీ వర్షాల దృష్ట్యా రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ టోల్ ఫ్రీ నెంబర్లు 1070, 112, 18004250101 ఏర్పాటు చేసింది. వర్షాల ప్రభావం దృష్ట్యా అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నెంబర్లను సాయం కోసం సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది. రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర తీరం వెంబడి ఈదురు గాలులు వీచే అవకాశం ఉండటం తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలోని స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ తెలిపింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, మిగిలిన ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షాలు ఉంటాయని ఐఎండీ స్పష్టం చేసింది. రానున్న 48 గంటల్లో మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపు రం, సత్యసాయి, కడప, అన్నమయ్య జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. మరోవైపు ఈ నెల 19వ తేదీలోగా పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నట్టు ఐఎండీ అంచనా వేస్తోంది. దీని ప్రభావంతోనూ ఏపీలో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్టు స్పష్టం చేసింది.

## ఉత్తర కోస్తాంధ్ర/యానాంపై ప్రభావం

గురు, శుక్రవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలా చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు అత్యంత భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. గంటకు 30-40 కిమీ వేగంతో బలమైన గాలులు వీచే అవకాశముంది. శనివారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. ఒకటి లేక రెండు చోట్ల భారీ వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. గంటకు 30-40 కిమీ వేగంతో బలమైన గాలులు వీచే అవకాశముంది

## దక్షిణ కోస్తాపై ప్రభావం

దక్షిణ కోస్తాలో శుక్రవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలా చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుంచి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. గంటకు 30-40 కిమీ వేగంతో బలమైన గాలులు వీచే అవకాశముంది. శనివారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేదా ఉరుము లతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఒకటి లేదా రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులతో పాటు గంటకు 30-40 కిమీ వేగంతో ఒకటి లేదా రెండు చోట్ల బలమైన గాలులు వీచే అవకాశముంది.

## రాయలసీమపై ప్రభావం

శుక్రవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఒకటి లేదా రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకా శముంది. ఉరుములతో కూడిన మెరుపులతో పాటు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఒకటి లేదా రెండు చోట్ల బలమైన గాలులు వీచే అవకాశముంది. శనివారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశ ముంది. ఒకటి లేదా రెండు చోట్ల ఉరుములతో కూడిన మెరుపులతో పాటు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశముంది.

# పుంగనూరులో ఉద్రిక్తత



- మాజీఎంపీ రెడ్డప్పరెడ్డి ఇంటికి వచ్చిన మిథున్‌రెడ్డి
- గో బ్యాక్ అంటూ ఇంటిని ముట్టడించిన స్థానికులు, ఎన్డీఏ కార్యకర్తలు
- కవ్వింపు చర్యలతో రాళ్లదాడికి దిగిన వైసీపీ కార్యకర్తలు
- తొమ్మిదిమంది ఎన్డీఏ కార్యకర్తలకు గాయాలు
- పరిస్థితి అదుపు చేసిన పోలీసులు

పుంగనూరు: గత ఐదేళ్ల పాపాలు పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు, ఎంపీ మిథున్ రెడ్డిని వెంటాడుతున్నాయి. వైసీపీ పాలనలో మితిమీరిన నియంతృత్వ ధోరణితో ప్రత్యర్థులపై దాడులు, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టించి భయానక వాతావరణం సృష్టించారు. ఇప్పుడు ఎన్నికల్లో పరిస్థితి తారుమారు కావడంతో అక్కడి ప్రజలు తండ్రి, కొడుకులపై తిరగబడుతున్నారు. ఆ మధ్య పెద్దిరెడ్డి పుంగనూరు పర్యటనను వ్యతిరేకించిన స్థానికులు ఇప్పుడు ఆయన కొడుకు మిథున్ రెడ్డి పుంగనూరులో అడుగు పెట్టటంపై ఆగ్రహంతో రగిలిపోయారు. దీంతో గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరులో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వైసీపీ మాజీ ఎంపీ రెడ్డప్ప ఇంటికి మిథున్‌రెడ్డి వచ్చినట్లు తెలుసుకున్న స్థానికులు, ఎన్డీఏ కార్యకర్తలు ఆగ్రహంతో ఆ ఇంటిని చుట్టుముట్టారు. వెంటనే మిథున్ రెడ్డి పుంగనూరు నుంచి వెళ్లిపోవాలంటూ నినాదాలు చేశారు.

ఈ క్రమంలో వైసీపీ కార్యకర్తలు రాళ్ల దాడికి దిగారు. పోలీసులపైనా కుర్చీలు విసిరారు. ఈ రాళ్లదాడిలో తొమ్మిదిమంది కూటమి కార్యకర్తలు గాయపడ్డారు. ఇద్దరు మీడియా ప్రతినిధులు కూడా గాయపడ్డారు. వైసీపీ కార్యకర్తలు రెచ్చగొట్టటంతో కూటమి కార్యకర్తలు ప్రతిఘటించారు. తిరిగి వైసీపీ కార్యకర్తలపై రాళ్లు విసిరారు. మిథున్‌రెడ్డి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఆందోళనకారులను చెదరగొట్టి ఇరువర్గాలను అదుపులోకి తీసుకొచ్చేందుకు యత్నించారు. అనంతరం ఎంపీని పోలీసులు గృహనిర్బంధం చేశారు.

వైసీపీ శ్రేణుల రాళ్లదాడిలో గాయపడిన కూటమి కార్యకర్తలు, నాయకులకు స్థానిక ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని తిరుపతి సిమ్స్ హాస్పిటల్‌కి తరలించారు. వైసీపీ నేతలు ఉద్దేశపూర్తకంగా తమను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని టీడీపీ శ్రేణులు ఆరోపిస్తున్నారు. దాడిని టీడీపీపై నెట్టే ప్రయత్నం చేయడం ద్వారా శాంతిభద్రతల సమస్యల తలెత్తేలా వైసీపీ కుట్ర చేస్తుందా అనే అనుమానాలు కలుగుతున్నాయని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఒక పథకం ప్రకారం భవనం పైనుంచి వైసీపీ కార్యకర్తలు రాళ్లదాడికి దిగారని చెబుతున్నారు.

చైతన్యరథం

## కేసు నమోదయింది.. ఆ అధికారుల్ని సస్పెండ్ చేయాలి

**- ఎమ్మెల్యే రఘురామ డిమాండ్**

గుంటూరు: వైసీపీ హయాంలో గుంటూరు సీఐడీ కార్యాలయంలో తనను చంపేందుకు కుట్ర పన్నారని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు తెలిపారు. కానీ మీడియా వల్లనే నాడు బతికిపోయానన్నారు. కస్టడీలో తనను హింసించి, హత్యాయత్నం చేశారంటూ ఆయన చేసిన ఫిర్యాదుపై గుంటూరు నగరంపాలెం పోలీసులు ఇటీవల కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు వివరాలు తెలుసుకునేందుకు గురువారం ఆయన జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... తన ఫిర్యాదు మేరకు సీఐడీ మాజీ చీఫ్ సునీల్‌కుమార్, ఇంటిలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు, సీఐడీ అప్పటి అదనపు ఎస్పీ విజయ్ పాల్, మాజీ సీఎం జగన్, గుంటూరు ప్రభుత్వ వైద్యశాల అప్పటి సూపరింటెండెంట్ ప్రభావతి మీద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు, పురోగతి తెలుసుకోవడానికి తాను వచ్చానన్నారు. తన దగ్గర ఉన్న సమాచారం అందించానన్నారు. కేసు నమోదైనందున తనపై కుట్ర చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ హయాంలో తనను అరెస్ట్ చేసి సీఐడీ కార్యాలయానికి తీసుకువచ్చినప్పుడు అధికారులు బయటకు వెళ్లగానే ఐదుగురు వచ్చి కొట్టారని తెలిపారు. తనను చిత్రహింసలకు గురి చేసి ఏమీ తెలియనట్లు నటించారన్నారు. అప్పటి కలెక్టర్ తీసుకున్న చర్యలు కూడా నిబంధనకు విరుద్ధంగా ఉన్నాయన్నారు.

## కోర్టులో పిన్నెల్లికి చుక్కెదురు.. బెయిల్ నిరాకరణ

గుంటూరు: మాచర్ల మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి కోర్టులో చుక్కెదురైంది. పిన్నెల్లికి బెయిల్ ఇచ్చేందుకు గుంటూరు 2వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు నిరాకరించింది. పిన్నెల్లి బెయిల్ పిటీషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. ఎన్నికల సమయంలో జరిగిన హింసకు సంబంధించిన కేసులో ఆయన ప్రస్తుతం నెల్లూరు జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. పల్నాడు జిల్లా రెంటచింతల మండలం పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి, కారంపూడి సీఐ నారాయణ స్వామిపై దాడి కేసుల్లో పిన్నెల్లి అరెస్టయ్యారు. ఈ రెండు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని పిన్నెల్లి మాచర్ల కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా... న్యాయస్థానం బెయిల్ నిరాకరించింది. దీంతో ఆయన గుంటూరు 2వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై గతంలో వాదనలు పూర్తికాగా న్యాయమూర్తి తీర్పును రిజర్వ్ చేసి, గురువారం తీర్పు చెబుతూ బెయిల్ తిరస్కరించారు. పోలింగ్ రోజు, ఆ తర్వాత మొత్తం పిన్నెల్లిపై 14 కేసులు నమోదయ్యాయి. వీటిలో మూడు హత్యాయత్నం కేసులు ఉన్నాయి. అయితే పోలింగ్ రోజున పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రానికి తాను వెళ్లలేదని, ఈవీఎం పగలగొట్టలేదని, అసలు నంబూరి శేషగిరిరావు ఎవరో తనకు తెలియదని పోలీసు విచారణలో పిన్నెల్లి చెప్పడం గమనార్హం.

## పలు వర్సిటీలకు ఇన్‌ఛార్జి వీసీలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని పలు విశ్వవిద్యాలయాలకు ఇన్‌చార్జ్ వీసీలను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ బాబ్జీ రాజీనామాను గవర్నర్ ఆమోదించారు. డీఎంఈ నరసింహంకు వీసీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎస్వీయూ ఇన్‌ఛార్జ్ వీసీగా చిప్పాడ అప్పారావు, ఎస్‌కేయూ ఇన్‌ఛార్జి వీసీగా బి.అనిత నియమితులయ్యారు.

**ఇన్‌ఛార్జి వీసీల వివరాలు:**

| | |
|---|---|
| ఆంధ్రా యూనివర్సిటీ | - గొట్టపు శశిభూషణ్‌రావు |
| నాగార్జున యూనివర్సిటీ | - కంచర్ల గంగాధర్ |
| జేఎన్‌టీయూ అనంతపురం | - సుదర్శన్‌రావు |
| పద్మావతి మహిళా వర్సిటీ | - వి. ఉమ |
| జేఎన్‌టీయూ విజయనగరం | - రాజ్యలక్ష్మి |
| జేఎన్‌టీయూ కాకినాడ | - మురళీ కృష్ణ |
| నన్నయ వర్సిటీ | - వై. శ్రీనివాసరావు |
| విక్రమ సింహపురి వర్సిటీ | - సారంగం విజయభాస్కర్‌రావు |
| కృష్ణా వర్సిటీ | - ఆర్. శ్రీనివాస్‌రావు |
| రాయలసీమ వర్సిటీ | - ఎన్‌టీకే నాయక్ |
| ద్రవిడ వర్సిటీ | - ఎం. దొరస్వామి |
| ఆర్కిటెక్చర్, ఫైన్‌ఆర్ట్స్ వర్సిటీ | - విశ్వనాథకుమార్ |
| ఆంధ్రకేసరి వర్సిటీ(ఒంగోలు) | - డీవీఆర్ మూర్తి |
| అబ్దుల్ హక్ ఉర్దూ వర్సిటీ | - పఠాన్ షేక్ ఖాన్ |

# పులివెందుల సంస్కృతిని తీసుకొచ్చిన జగన్

**వినుకొండలో హత్యని తీవ్రంగా ఖండించిన మంత్రి ఫరూక్..**



వినుకొండ(చైతన్యరథం): వినుకొండ పట్టణంలో వ్యక్తుల వ్యక్తిగత కక్షలు కారణంగా జరిగిన హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, నిందితులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎండి ఫరూక్ హెచ్చరించారు. గురువారం వినకొండలో పర్యటించిన ఆయన స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు... వినుకొండకు చెందిన షేక్ రషీద్, జిలానీలు ఇద్దరూ వైసీపీకి చెందినవారేనని, గతంలో ఇరువురి మధ్య జరిగిన ఘర్షణల పట్ల గత వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం, ఒక వర్గాన్ని ప్రోత్సహించడం వల్లనే ఇటువంటి ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. చిలకలూరిపేట, కర్నూలు, మాచర్ల తదితర ప్రాంతాల్లో కూడా ఇలాంటి దాడులు జరిగాయని, నియంత్రణ లేకపోవడం వలన అనేకమంది నష్టపోయారున్నారు. ఇప్పటికీ కొంత మంది అధికారులు తమ తీరును మార్చుకోలేదని, గత వైసీపీ పాలకులతో అంటకాగిన వారే వ్యవస్థల్లో ఉండటం మూలంగానే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. వినుకొండలో రషీద్ హత్య కేవలం గత పాలకులే కారణమని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో మైనారిటీలను ఆర్థికంగా ఆదుకోకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్యాయం చేసిందని, ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా మాఫియా గ్యాంగులు రెచ్చిపోయాయని అన్నారు. వైసీపీ పాలనలో పులివెందల సంస్కృతి తీసుకొచ్చారని, ఇలాంటి సంఘటనలకు జగన్‌రెడ్డి కారణమన్నారు. ఏ దేశోద్ధారకుడు చనిపోతే జగన్మోహన్ రెడ్డి పరామర్శకు వస్తున్నాడో ప్రజలకు అర్థమవుతుందన్నారు. సమావేశంలో న్యాయవాది నలబోతు రామకోటేశ్వర రావు, షేక్ జానీ, సుభాని, పివి సురేష్ బాబు, చికెన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారుల్లో మార్పు రావాలి : ఎస్వీఎస్ఎస్ వర్మ



పిఠాపురం (చైతన్యరథం): ప్రభుత్వం మారిన పోలీసు అధికారుల్లో మార్పు రాకపోవడం దారుణమని, ఇన్నాళ్లు వైసీపీ నేతల సేవల తరించిన కొంతమంది పోలీసులు ఇంకా అదే భ్రమల్లో ఉన్నారని నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జ్ ఎస్వీఎస్ఎస్ వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు అన్యాయం జరిగిందని, న్యాయం చేయాలని టీడీపీకి చెందిన పలువురు కార్యకర్తలు పోలీసుల వద్దకు వెళ్లినా సరైన న్యాయం అందడం లేదని, వైసీపీ నాయకుల సేవలో తరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వర్మ డిమాండ్ చేశారు. 40 రోజుల క్రితం జరిగిన ఓ సంఘటనలో ఇప్పటికి బాధితుడికి న్యాయం జరగలేదని, ఈ కేసు విషయంలో వైసీపీ నాయకులకు అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడుస్తున్నా కొంత మంది అధికారులు ఇంకా వైసీపీ నేతలకు ఊడిగం చేస్తున్నారని అన్నారు. జిల్లాకు ఇటీవలే కొత్తగా వచ్చిన ఎస్పీ, డీఎస్పీ బాధితులకు అండగా ఉండాలని, వైసీపీ నేతల దాడిలో గాయపడిన బాధితుడికి న్యాయం చేయాలని కోరారు. మొన్నటి ఎన్నికల్లో తమ ఓటమిని జీర్ణించుకోలేని కొంత మంది

వైసీపీ ద్వితీయ శ్రేణులు నేతలు, కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇన్నాళ్లు ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటికి అదే పంథాను కొనసాగించడం మంచిది కాదన్నారు. పద్ధతి మార్చుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని వర్మ హెచ్చరించారు.

# నాకు, నా బిడ్డకు ప్రాణహాని ఉంది

- బెదిరింపు కాల్స్ వస్తున్నాయి
- శాంతి బిడ్డకు తండ్రెవరో తేల్చాలి
- హెూంమంత్రికి మదన్ మోహన్ వినతి



అమరావతి: సస్పెండైన దేవాదాయ శాఖ ఉద్యోగిని శాంతి భర్త మదన్ మోహన్ గురువారం సాయంత్రం రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనితను కలిశారు. తన ప్రాణానికి, తన బిడ్డ ప్రాణానికి ముప్పు ఉందని, రక్షణ కల్పించాలని కోరారు. శాంతి బిడ్డకు తండ్రి ఎవరో డీఎన్ఏ టెస్ట్ చేయించాలని హెూం మంత్రి అనితను మదన్ కోరారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. మంత్రి అనితను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తనను, తన పిల్లల్ని కాపాడుకోవడానికే మీడియా ముందుకు వచ్చానన్నారు. తన కుటుంబానికి న్యాయం చేయమని మంత్రిని కోరినట్లు చెప్పారు. నాలుగు రోజులుగా జరుగుతున్న అంశాలను పరిశీలిస్తున్నట్లు మంత్రి తనతో చెప్పారన్నారు. తప్పు చేసిన వారిని ఉపేక్షించేది లేదని హెూం మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఓ సమయంలో ఎమోషనల్ అయి మేడం వద్దనే తాను ఏడ్చానని భావోద్వేగానికి లోనయ్యారు. చంపేస్తామంటూ గుర్తు తెలియని నెంబర్ల నుంచి తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయన్నారు.

తన పోరాటంలో న్యాయం ఉందన్నారు. తాను అమెరికాలో ఉన్నప్పుడు తన బిడ్డగానే తన భార్య శాంతి చెప్పిందన్నారు. దీంతో ఆ బిడ్డతో ఎమోషనల్‌గా అటాచ్ అయ్యానన్నారు. తనను నయవంచనకు గురి చేశారన్నారు. ఐవీఎఫ్ ద్వారా బిడ్డను కన్నట్లు మొదట చెప్పిందని, ఆ తర్వాత మాటలు మార్చిందన్నారు. ఆ బిడ్డ నా బిడ్డ అని నన్ను శాంతి మోసం చేసింది. తరువాత నిలదీస్తే వైసీపీ నాయకుడు విజయసాయి రెడ్డికి పుట్టాడని చెప్పింది. ఇప్పుడు మాట మార్చి లాయర్ సుభాష్‌రెడ్డి పేరు చెబుతోంది. ఆ బిడ్డ ఎవరికి పుట్టారో తేలాలి. నాతో పాటు సుభాష్, విజయసాయి రెడ్డి డీఎన్ఏ టెస్ట్ చేయించుకోవాలి. నా బిడ్డ అని శాంతి నన్ను మోసం చేసింది. శాంతి తప్పు చేసింది. అందుకోసమే పదే పదే మాట మార్చింది. నిజం లేకుండా ఏ భర్త కూడా భార్య మీద ఇలాంటి అపనింద వేయడని మదన్ మోహన్ స్పష్టం చేశారు.

సుభాష్ ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నాడు. ఆ బాబుతో నాకు సంబంధం లేదని గతంలో చెప్పాడు. విజయసాయి రెడ్డి కోసం బిడ్డను కన్నానని శాంతి స్వయంగా చెప్పింది. ఆ బిడ్డకు తండ్రి ఎవరో తేలాలంటే డీఎన్ఏ టెస్ట్ చేయించాల్సిందే. ఇదే అంశంపై కోర్టులో పిటిషన్ వేస్తా. క్లినికల్‌గా సర్టిఫికెట్ తీసుకుంటే ఆ బిడ్డ గౌరవంతో జీవించే అవకాశం ఉంటుంది. శాంతి పచ్చి అబద్ధాలు చెబుతోంది. శాంతి నాకు విడాకులు ఇవ్వలేదు. నన్ను బెదిరించి బలవంతంగా నా చేత సంతకం చేయించుకుంది. శాంతి చూపించేవి ఫేక్ డాక్యుమెంట్లు. ఆ బిడ్డ విషయంలో నాకు న్యాయం కావాలి. ఆ బిడ్డకు తండ్రి ఎవరో తేల్చాలని మదన్‌మహన్ డిమాండ్ చేశారు.

## చంద్రోదయ రాష్ట్రంగా ఏపీ

**టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**

అమరావతి (చైతన్యరథం): గడిచిన ఐదేళ్లుగా కారుచీకట్లో ఉన్న ఏపీ... నేడు కొత్త కాంతులతో నిండుగా వెలిగిపోతుందని... ప్రస్తుతం చంద్రోదయ రాష్ట్రంగా ఏపీ కళకళలాడుతోందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ వ్యాఖ్యానించారు. గురువారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... చీకటి పాలన పారదోలి వెలుగు నింపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలు నరకం చూశారని, నాడు అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు, అక్రమ కేసులు పెడుతూ రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చేశారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగిన సత్తా ఒక్క చంద్రబాబుకు మాత్రమే ఉందని ప్రజలు నమ్మి ఎన్డీయే కూటమిని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించారని అన్నారు. సంపద సృష్టించడం దాన్ని ప్రజలకు తిరిగి అందించడం తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. వైసీపీ పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం, వ్యవస్థల్లో చోటుచేసుకున్న అవినీతి మొత్తాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు వరుసగా శ్వేతపత్రాలు విడుదల చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. వినుకొండలో జరిగిన హత్యకు టీడీపీకి ఎటువంటి సంబంధం లేదని, ఈ విషయంలో జగన్ మరోసారి శవరాజకీయానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. వినుకొండలో హత్య చేసిన వ్యక్తి, హత్య గావించబడ్డ వ్యక్తి ఇద్దరూ వైసీపీలోనే ఉన్నారని, కానీ వైసీపీ నాయకులు మాత్రం రాజకీయ రంగుపులిమేందుకు ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. వినుకొండ ఘటనకు సంబంధించిన దోషుల్ని కఠినంగా శిక్షిస్తామని రమేష్ తెలిపారు.

# రంగులు అద్దడం అభివృద్ధి కాదు

- విద్యార్థులలో ప్రతిభను పెంపొందించడమే విద్యావ్యవస్థ అభివృద్ధి
- పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): పాఠశాలలకు రంగులు అద్ది దానినే అభివృద్ధిగా గత వైసీపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేశారని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట, రావులపాలెం ప్రభుత్వం పాఠశాలలో జరిగిన పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సత్యానందరావు పాల్గొన్నారు. విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రతిభను పెంపొందించడం కోసం కూటమి ప్రభుత్వంలో విద్యా శాఖ కసరత్తులు చేస్తుందని అందుకోసం ఆ శాఖ మంత్రి నారా లోకేష్ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఇటీవల ఒక్క వాట్సాప్ మెసేజ్ చూసి జీవో నెంబర్ 225 విడుదల చేయడం వల్ల 25 మంది దివ్యాంగులు ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ వంటి సంస్థలలో అవకాశం వచ్చిందని విద్యావ్యవస్థలో మార్పులు అంటే ఈ విధంగా ఉంటాయని గుర్తు చేశారు. గత అయిదేళ్ల జగన్ పాలనలో విద్యావ్యవస్థ సర్వనాశనం అయ్యిందని వ్యవస్థను గాడిలో పెట్టడానికి తమ ప్రభుత్వం ముమ్మరంగా శ్రమిస్తుందని అన్నారు.విద్యార్థుల పరీక్షలు నిర్వహించెందుకు కేటాయించిన నిధులు సైతం జగన్ ప్రభుత్వం మళ్లించి ఖజానా ఖాళీ చేశారని ఆరోపించారు. తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాటుపడుతుందన్నారు.విద్యార్థుల ప్రతిభను పెంపొందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు సాయశక్తులా కృషి చేస్తామని సత్యానందరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో బూసి జయలక్ష్మి భాస్కరరావు, త్సామా బాబు, మర్గాన గంగాధర్, ఆకుల రామకృష్ణ, కేవీ సత్యనారాయణ రెడ్డి, ధర్నాల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీనివాస్, గుత్తుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



బనగానపల్లె పట్టణంలో గల గ్రంథాలయం పక్కన ఉన్న గ్రామపంచాయతీ సంబంధించిన రూమ్ నెంబర్ 1 నందు హోల్ సేల్ వ్యాపారస్తులు మరియు రైస్ మిల్లుల ఓనర్ల సహాయంతో సబ్సిడీతో నిత్యావసర వస్తువులను అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌ను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్రజలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.

# అరాచకపాలనపై శ్వేత పత్రాలను విడుదల చేయడం శుభపరిణామం

- ఎమ్మెల్యే కాకర్ల సురేష్



ఉదయగిరి (చైతన్యరథం): వైసీపీ అక్రమాలు,దోపిడీలు అరాచక పాలన గురించి రాష్ట్ర ప్రజలకు తెలియజేయుట కొరకు శ్వేత పత్రాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేయటం శుభ పరిణామమని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు.

గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వ పాలనలో దాదాపు 1.75 లక్షల ఎకరాలు భూ ఆక్రమణలు, ఇళ్ల పట్టాల పేరుతో 10వేల ఎకరాలను దోచుకున్నారని, రైతుల పాలిట శాపంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో 512 ను రద్దు చేస్తూ మా ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందని అన్నారు. అదేవిధంగా గుజరాత్ లో ఉన్న ల్యాండ్ గ్రాబింగ్ చట్టం మన రాష్ట్రంలో కూడా అమలు చేసి తాము భూమి యజమానులని కబ్జాదారులే నిరూపించుకునే చట్టాన్ని అమలులోకి తెస్తామని దీని ద్వారా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చేస్తామని తెలిపారు.

రిషికొండలో 500కోట్లతో ప్యాలస్ కట్టి ప్రజాధనాన్ని వృధా చేశారని, భూ హక్కు పత్రం పేరుతో ప్రచారానికి 13 కోట్లు ఖర్చు చేశారని, భూముల రి సర్వే పేరుతో పాస్ బుక్ లపై జగన్ చిత్రం ముద్రించికున్నారని, వైసీపీ జిల్లా కార్యాలయాల కోసం రెండేసి ఎకరములు నామమాత్రపు రుసుముతో 33 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చుకున్నారని మొత్తం 300 కోట్ల విలువైన భూమిని కేటాయించారని, కొండలను సైతం వదలకుండా వైసీపీ ప్రభుత్వం అనకొండల్లా మింగేసారని, ఉచిత ఇసుక విధానాన్ని రద్దుచేసి నూతన విసుక విధానం పేరుతో భవన నిర్మాణ రంగాన్ని జగన్ రెడ్డి కుదేలు చేశారని, గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను మింగేసారని, ఇలా మింగేసిన ఇసుకతో దాదాపు 10 లక్షలు పైగా ఇల్లు కట్టుకోవచ్చని ఇంతటి భూదందాలు, సహజ వనరుల దోపిడీ చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వముకు ప్రజలు బుద్ధి చెప్పారని, ప్రజలకు అండగా తమ ప్రభుత్వం ఎల్లవేళలా పనిచేస్తుందని కాకర్ల సురేష్ అన్నారు.

# మానవ మనుగడకు అతి ముఖ్యమైనవి మొక్కలే !

- స్వచ్ఛ ఎమ్మిగనూరు సాకారమే ధ్యేయం !
- ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి



ఎమ్మిగనూరు (చైతన్యరథం): పట్టణంలోని మైనారిటీ కాలనీలో నిర్వహించిన మెగా ప్లాంటేషన్ డ్రైవ్- 2024లో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి పాల్గొని మొక్కలు నాటి నీళ్లు పోశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు అతి ముఖ్యమైనవి మొక్కలే అని అసలు మొక్కలు లేకుంటే మనిషే లేడని ఆయన అన్నారు. మనిషి జీవించాలి అంటే ఆక్సిజన్ తప్పనిసరి అని ఈ ఆక్సిజన్ మొక్కల ద్వారా మనకు సంక్రమిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ పరిసరాల్లో మొక్కలు పెంచే అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఎమ్మిగనూరు పట్టణాన్ని స్వచ్ఛంద్రతో పాటు గ్రీన్ ఎమ్మిగనూరు పట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్, సిబ్బంది, టీడీపీ నాయకులు, స్థానికులు కలిసి 10,000 మొక్కలు నాటారు.

# కర్రుకాల్చి వాతలు పెట్టినా మీ బుద్ధి మారదా?

- పేర్నినానికి శ్వేతపత్రం అంటే ఏంటో తెలుసా?
- మీకు కనీసం ప్రతిపక్ష హెూదా కూడా ప్రజలు ఎందుకు ఇవ్వలేదో ఆలోచించారా?
- వైసీపీ నేతల వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన టీడీపీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న

విజయవాడ (చైతన్యరథం): మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు కర్రుకాల్చి వాతలు పెట్టినా వారి బుద్ధి ఏమాత్రం మారలేదని, అసత్యాలు, అబద్ధాలతో రాజకీయాలు చేస్తే ప్రజలు అసహ్యించుకుంటారనే విషయాన్ని ఇప్పటికైనా వైసీపీ నేతలు తెలుసుకోవాలని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న వ్యాఖ్యానించారు. చంద్రబాబు నెలన్నర రోజుల పరిపాలనపై వైసీపీ నేతలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని, పేర్ని నాని, జగన్ రెడ్డికి శ్వేతపత్రం అంటే ఏంటో తెలుసా? ఎప్పుడైనా వైసీపీ వారు శ్వేత్రపతాలు విడుదల చేశారా? అని వెంకన్న నిలదీశారు. అసలు రాష్ట్రంలో ఎన్ని శాఖలు ఉన్నాయో జగన్మోహన్‌రెడ్డికి తెలుసా? ఇప్పటికే ప్రజలు ఓటు రూపంతో వైసీపీ నేతలకు వాతలు పెట్టారని, నిజంగా కొలిమిలో కడ్డీ పెట్టి వాత పెట్టేదాకా తెచ్చుకోవద్దు అని హితవు పలికారు. ఈ మేరకు బుధవారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో బుద్ధా వెంకన్న మాట్లాడుతూ... వైసీపీ ఐదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసం, అరాచకాలను ప్రజలకు తెలియజేస్తూ మా ప్రభుత్వం శ్వేతపత్రాలు విడుదల చేస్తూంటే దానిపై వైసీపీ నాయకులు అవాకులు, చవాకులు పేలడం సరికాదన్నారు. పోలవరం పూర్తి చేయాలనే లక్ష్యంగా చంద్రబాబు అనునిత్యం పనిచేస్తున్నారని, జగన్ సీఎం కాగానే ప్రజావేదికను కూల్చివేస్తే... చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే రూ.3 వేల పెన్షన్ రూ.4 వేలకు పెంచారని తెలిపారు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని వైసీపీ నేతలు చెత్తగా మార్చేశారని, ఆ చెత్తంతా క్లీన్ చేసే పనిలో చంద్రబాబు ఉన్నారని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసమే చంద్రబాబు ఢిల్లీలో పర్యటిస్తున్నారని, ఎప్పుడైనా జగన్ ఢిల్లీ వెళ్లి రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేశాడా? అని బుద్ధా వెంకన్న ప్రశ్నించారు. పేర్ని నాని బందర్ పోర్టును అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని, కానీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మచిలీపట్నం కేంద్రంగా బీపీసీఎల్ రిఫైనరీ ప్రాజెక్టును నెలకొల్పేందుకు కృషి చేసిందన్నారు. చంద్రబాబు రెక్కల కష్టంతోనే పార్టీ అధికారంలోకి వచ్చిందని, వైసీపీ ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరని అన్నారు. పేదల పక్షపాతిని అనిచెప్పుకునే జగన్... పెత్తందారీ పనులు చేశాడని కాబట్టే ప్రజలు ఆయనను ఇంటికి పంపించేశారని గాలి మాటలు చెప్పడం వైసీపీ నేతలు ఇకనైనా మానుకోవాలని బుద్ధా వెంకన్న పేర్కొన్నారు.



వైసీపీ రాజ్యసభ సభ్యుడు ఏ2 విజయసాయిరెడ్డి ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా అధినేతలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ... గురువారం విజయవాడ అలంకార్ సెంటర్ ధర్నా చౌక్ వద్ద ఆల్ మీడియా ప్రతినిధులు రిపోర్టర్స్, జర్నలిస్టులు చేపట్టిన ధర్నాకు మద్దతు తెలుపుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్, బుద్ధా వెంకన్న.

## చెరువు మరువ మరమ్మత్తులు పనులు వెంటనే పూర్తి చేయండి



- అధికారులకు మంత్రి సవితమ్మ ఆదేశం

పెనుకొండ (చైతన్యరథం): సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం కొగిర చెరువు , మరియు పెదకోడిపల్లి చెరువు మరువలను బీసి సంక్షేమం, అర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి సవితమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మరువలు పెద్ద ఎత్తున డ్యామేజీ అయి ఉండటాన్ని గమనించిన మంత్రి సవితమ్మ వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## వినుకొండ ఘటనకు పార్టీలకు ఎటువంటి సంబంధం లేదు

- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ వెల్లడి



పల్నాడు (చైతన్యరథం): వినుకొండలో జరిగిన దారుణ హత్యకు రాజకీయ పార్టీలకు ఎటువంటి సంబంధం లేదని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ వ్యాఖ్యానించారు. వినుకొండ ఘటనకు పార్టీలకు ఎటువంటి సంబంధము లేదన్న ఆయన... సంఘటనపై విచారణ వేగవంతం చేయాలని కోరారు. శవ రాజకీయాలకు వైసీపీ పేటెంట్ హక్కు అని సొంత బాబాయి హత్యను సైతం నారాసుర రక్తచరిత్ర అంటూ ప్రచారం చేసి గతంలో జగన్ లబ్ధి పొందారని అన్నారు. రాజకీయ స్వార్థం కోసం వైసీపీ నేతలు ఎంతకైనా దిగజారుతారని, ప్రజలందరూ కూడా సంయమనం పాటించాలని కోరారు. ఇద్దరి వ్యక్తుల మధ్య జరిగిన వ్యక్తిగత గొడవలనున పార్టీలకి ఆపాదించి రాజకీయ రంగుపులవద్దని కొమ్మాలపాటి హితవు పలికారు.



వత్సవాయి మండలం, పోలంపల్లి మున్నేరు డ్యామ్ కిందనున్న సుమారు 25 వేల ఎకరాల రైతులకు సాగునీరు అందక ఇబ్బంది పడుతున్న రైతులకు పోలంపల్లి మున్నేరు నుండి నీరు విడుదల చేసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

## వ్యక్తిగత కక్షల కారణంగానే
# రషీద్‌ను జిలాని చంపాడు

- మృతుడు రషీద్, హంతకుడు జిలాని ఇద్దరూ వైసీపీకి చెందిన వారే
- బొల్లా పాపానికి, పి.ఎస్ ఖాన్ స్వార్థానికి రషీద్ బలయ్యాడు
- మండిపడ్డ వినుకొండ టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): వ్యక్తిగత కక్షల కారణంగానే రషీద్ ను జిలాని చంపేశాడని, మృతుడు రసీద్, హంతకుడు జిలాని ఇద్దరూ వైసీపీకి చెందిన కార్యకర్తలేనని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వెల్లడించారు. వైసీపీ బొల్లా బ్రహ్మనాయుడు, మరో నేత పి.ఎస్ ఖాన్ స్వార్థానికి రషీద్ బలయ్యాడని అన్నారు. ఈ మేరకు గురువారం వినుకొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... గతేడాది తొలి ఏకాదశి రోజున ఈ గ్యాంగ్ అంతా వినకొండ పట్టణంలోని పద్మప్రియ లాడ్జిలో జరిగిన పార్టీలో పాల్గొని, వ్యక్తిగత విషయాల్లో విమర్శలు, ఆరోపణలు చేసుకొని ఘర్షణకు పాల్పడ్డారని, ఈ ఘర్షణలో ప్రస్తుత హంతకుడు జిలాని బీర్ బాటిల్లతో దాడి చేయటంతో ఒక యువకుడికి గాయాలయ్యాయిని అన్నారు. ఈ గొడవలో పి.ఎస్ ఖాన్ రషీద్‌కు మద్దతు పలికి గొడవలను ప్రోత్సహించారని అన్నారు. రషీద్ తో పాటు పి.ఎస్ ఖాన్ గ్యాంగ్ సభ్యులు కొందరు కలిసి జిలానిపై దాడి చేసేందుకు వారి ఇంటికి వెళ్లారని, జిలాని ఇంట్లో లేకపోవడంతో అతని అన్న జిమ్ జానీ, తల్లిదండ్రులు, మహిళ కుటుంబ సభ్యులపై రషీద్ ఆధ్వర్యంలో దాడి చేశారు. జిలాని సోదరుడు జానీ ని తీవ్రంగా గాయపరిచారు. ఇంట్లో వస్తువులన్నీ ధ్వంసం చేశారు. ఇంటి ముందున్న బుల్లెట్ మోటార్ సైకిల్ ను దగ్ధం చేశారు. తమకు అన్యాయం జరిగిందని హంతకుడు జిలాని కుటుంబ సభ్యులు, సోదరుడు జానీ వినుకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోలేదు. రషీద్ కు పి.ఎస్ ఖాన్ సపోర్ట్ చేయటం, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అందుకు సహకరించడం జరిగింది. జిలాని ఇంటి పై జరిగిన దాడిపై పోలీసులను కేసు కట్టకుండా ఎమ్మెల్యే అడ్డుకున్నాడు. అంతటితో ఆగకుండా జిలాని పై హత్యాయత్నం కేసు నమోదు అప్పటి ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. జిలానిని టార్గెట్ చేసి కేసులు బనాయించి అధికారులు అడ్డం పెట్టుకుని పోలీసులతో ఇబ్బందులకు గురిచేశారు. గతంలో జిలాని ఇంటిపై జరిగిన దాడి, అంతకముందు లాడ్జిలో జరిగిన దాడి సంఘటనలో ఉన్న పి.ఎస్ ఖాన్ యూత్ వర్గీయులను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పిలిచి మాట్లాడి సమన్వయపరిచి ఉంటే ఇటువంటి సంఘటన చోటుచేసుకునేది కాదని అన్నారు. వైసీపీకి చెందిన ఇద్దరు యువకుల మధ్య విభేదాలు రెచ్చగొట్టి, ఒకడికి వత్తాసు పలికి మరొక వ్యక్తిని అధికారంతో వేధించి హత్యకు బొల్లా ప్రేరేపించాడని అన్నారు. ఇద్దరు వైసీపీ కార్యకర్తల మధ్య జరిగిన వ్యక్తిగత కక్షలో హత్య జరిగితే ఆ పాపాన్ని కప్పిపుచ్చుకునేందుకుబొల్లా బ్రహ్మనాయుడు రాజకీయ రం గు పులిమి వ్యవహరించడం దుర్మార్గమని జీవీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వైసీపీ పాలనలో 1.75 లక్షల ఎకరాలు భూ దోపిడి

- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడి



సత్యవేడు (చైతన్యరథం): గత వైసీపీ 5 ఏళ్ల పాలనలో 1.75 లక్షల ఎకరాల భూదోపిడి జరిగిందని, వాటి విలువ రూ.35,576 కోట్లు ఉంటుందని ఎమ్మెల్యే కె.ఆదిమూలం ఆరోపించారు. గురువారం పిచ్చాటూరు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ అక్ట్ తమ తెలుగుదేశం ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ప్రైవేటు వ్యక్తిని లాండ్ టైటిలింగ్ అక్ట్ ఆఫీసర్ గా నియమించి పేదల భూములను కొట్టేయాలని వైసీపీ ప్రభుత్వం చూసిందన్నారు. జి.ఓ నెంబరు 512 ను జారీ చేసి భూ అక్రమాలను సక్రమాలుగా మార్చుకోవాలని వైసీపీ నేతలు యత్నంచారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ప్రభుత్వ హౌసింగ్ కాలనీలు ఎక్కడ రావాలో వైసీపీ నేతలే నిర్ణయించి, చుట్టుప్రక్కల భూములలో ముందే కొని, వాటిని మళ్లీ ప్రభుత్వానికి ఎక్కువ రేట్లకు అమ్మి సొమ్ము చేసుకున్నారన్నారు. విశాఖ రామానాయుడు స్టూడియో భూములు, వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయగ్రీవ భూములను, తిరుపతి, రేణిగుంట లోని మఠం భూములను, పుంగనూరు లో 962 ఎకరాలను కూడా వైసిపి నేతలు కొట్టేసారన్నారు. చిత్తూరులో 782 ఎకరాలు, ఒంగోలులో నకిలీ పత్రాలతో 101 కోట్ల ఆస్తిని కాజేసేందుకు వైసిపి నేతలు యత్నించారని ఎమ్మెల్యే మండిపడ్డారు. వీటిపై ఇప్పటికే ప్రభుత్వం విచారణ కు ఆదేశించినట్లు అయన తెలిపారు. మొత్తం 13,800 ఎకరాల భూములను వైసిపి నేతలకు గత ప్రభుత్వం దారాదత్తం చేసిందన్నారు. ఋషికొండలో రూ.500 కోట్లతో ప్యాలస్ కట్టి ప్రజాదానాన్ని వృధా చేశారని ఆదిమూలం ఆరోపించారు. భూహక్కు పత్రాల పంపిణీ పేరిట ప్రచారానికి వైసిపి ప్రభుత్వం రూ.13 కోట్లు ప్రజాధనాన్ని వృథా చేసిందన్నారు. భూ సర్వే పేరుతో పాస్ పుస్తకాలపై జగన్ రెడ్డి బొమ్మలు ముద్రించుకోవడం సమంజసమేనా అని ఆదిమూలం ప్రశ్నించారు. వైసీపీ జిల్లా కార్యాలయం కోసం రూ.300 కోట్ల విలువైన భూములను 33 ఏళ్ల పాటు లీజుకు అంటూ దోచేశారన్నారు. వైసిపి ప్రభుత్వం కొండలను సైతం వదల్లేదని, నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ ఎమ్మెల్యేలు ఇసుకాసుర అవతారం ఎత్తి 98 లక్షల టన్నుల ఇసుకను మింగేసారన్నారు. జేపీ వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం నుంచి రూ.800 కోట్లను మినహాయించడం దోపిడీ కాదా అని ఆయన ప్రశ్నించారు. . వీటన్నింటిపై ఆధారాలతో సహా తమ టీడీపీ ప్రభుత్వం శ్వేత పత్రాలను విడుదల చేస్తున్నట్లు ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇన్చార్జి డి ఇలంగోవన్ రెడ్డి, టిడిపి తిరుపతి పార్లమెంటు వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు బాలరాజు, టిడిపి నాయకులు పద్దు రాజు, మండేలా, వాసు రెడ్డి, దొరవేలు, చక్రవర్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐదేళ్ల వైసీపీ పాలనలో భూదందాలు, సహజవనరుల దోపిడీ

- ప్రజలకు వాస్తవాలు తెలియాలనే శ్వేతపత్రాల విడుదల
- వెల్లడించిన ఆలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ వీరభద్రగౌడ్

ఆలూరు (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో భూదందాలు, సహజవనరుల దోపిడీ పెద్దఎత్తున జరిగిందని, 1.75 లక్షల ఎకరాల భూమిని వైసీపీ నాయకులు దోచుకున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ వీరభద్రగౌడ్ వ్యాఖ్యానించారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నామని అన్నారు. ఈ మేరకు గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన... వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏవిధంగా అక్రమాలు, దందాలు చేశారో, ఏంత మేర ప్రజల్ని దోచుకున్నారో ఆధారాలతో సహా శ్వేతపత్రాలు ద్వారా బయటపెడుతున్నామని అన్నారు. జగన్ గ్యాంగ్ రాష్ట్ర వ్యాప్తంగా 1.75 లక్షల ఎకరాల భూములు దోచుకున్నారని వాటిని విలువ రూ.35 వేల కోట్ల పైనే ఉంటుందన్నారు. ఇళ్ల పట్టాల పేరుతో 10 వేల ఎకరాలు, ఇసుక దందాలో రూ.9,750 కోట్లు దోచుకున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో 512 రద్దు చేయడం హర్షణీయమని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో వైసీపీ నేతలు భూదోపిడీకి పాల్పడ్డారని అన్నారు. చట్టంలోని లొసుగులను గ్రహించిన జగన్‌రెడ్డి ప్రభుత్వం జీవో 512ను జారీ చేసి అక్రమాలను సక్రమంగా మార్చే ఆయుధంగా వల్లచట్టాన్ని వాడుకున్నారని అన్నారు. సొంతవారి కోసం రికార్డులు సృష్టించే ఎత్తుగడను జగన్ రెడ్డి పన్నారని, గుజరాత్ లో ఉన్న ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ఇక్కడ కూడా తీసుకొస్తామన్నారు. తాము భూమి యాజమానులమనే విషయాన్ని కబ్జాదారులే నిరూపించుకోవాలని అన్నారు. సెంటు పట్టాల పేరుతో వైసీపీ ప్రభుత్వం ప్రజల్ని దోచుకుందని, విశాఖలో రామానాయుడు స్టూడియో భూములు, వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయగ్రీవ భూములను, తిరుపతి, రేణుగుంటలోని మఠం భూములను, పుంగనూరులో 982 ఎకరాలను కూడా కొట్టేశారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం దోచుకున్న భూములను వెనక్కి తీసుకుని ప్రజలకు న్యాయం చేస్తామని వీరభద్రగౌడ్ వ్యాఖ్యానించారు.

